

# గాలి వాన బీభత్సం


అకస్మాత్తుగా సాయంత్రం నాలుగు గంటల సమయంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. ఆయా చోట్ల రహదారిపై పెద్ద పెద్ద వృక్షాలు విరిగి పడగా రాకపోకలకు అంతరాయం ఏర్పడినది. గాలి వాన ఉరుములు మెరుపులు సంభవించి వాతావరణం ఒక్కసారిగా మార్పు రావడంతో జనజీవనం భయభ్రాంతులకు గురయ్యింది.

వివరాలు లోపలి పేజీల్లో..

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 21, ఏప్రిల్ 2025 16 పేజీలు





# ఇంటర్‌లో.. అంతర్గత మార్కులు

## ప్రభుత్వానికి ప్రతిపాదించిన అధికారులు


- ఆర్ట్స్, భాషా సబ్జెక్టుల్లో ప్రవేశ పెట్టేందుకు చర్యలు
- వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుడుతున్న ఇంటర్ బోర్డు
- రేపు ప్రకటించనున్న ఇంటర్ ఫలితాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఉన్నత విద్యలో భాగంగా ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యా విధానాన్ని బలోపేతం చేసేందుకు బోర్డు అధికారులు వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణతో పాటు ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నారు. అంతేకాకుండా ఇంటింటికి తిరుగుతూ పదవ తరగతి విద్యార్థులను జూనియర్ కాలేజీల్లో చేరాలని కోరుతున్నారు. కళాశాలలు ప్రారంభం కాగానే లెక్చరర్లు కరపత్రాలు ఫ్లెక్సీలను చేత పట్టుకొని పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఇంటర్మీడియట్ లో ప్రభుత్వ కాలేజీల్లో చేరాలని కోరుతున్న సంగతి తెలిసిందే.

వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభించగానే లెక్చరర్లు ప్రచార బాట పట్టనున్నారు. ఈ నేపథ్యంలో 202526 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఆర్ట్స్ గ్రూపులతోపాటు భాషా సబ్జెక్టుల్లో అంతర్గత మార్కులను ప్రవేశపెట్టేందుకు ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారు. ప్రభుత్వము నుండి గ్రీన్ సిగ్నల్ రాగానే వచ్చే విద్యా సంవత్సరం

2లో..




- ప్రభుత్వ పాఠశాలల్లో 23న తల్లిదండ్రుల సమావేశం
- ప్రతి విద్యార్థికి ప్రోగ్రెస్ రిపోర్ట్ పత్రాలు పంపిణీ
- ఈనెల 24 నుండి జూన్ 11వరకు వేసవి సెలవులు

# విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రోగ్రెస్ రిపోర్టులు

చిట్యాల రూరల్, ప్రభాతవార్త :

2024, 25 విద్యాసంవత్సరం ఈ నెల 23తో ముగియనుంది. విద్యార్థులకు సంగ్రహణాత్మక మదింపు 2 (ఎస్ఏ2) వార్షిక పరీక్షలు బుధవారంతో ముగిశాయి. చిట్యాల మండలంలో 11 జడ్పీహెచ్ఎస్, 6 ఎంపీయూపీఎస్, 21 ఎంపీపీఎస్ పాఠశాలలు ఉన్నాయి. విద్యార్థులకు ఈవిద్యా సంవత్సరంలో పురోగతి తెలిపే ప్రోగ్రెస్ రిపోర్ట్ పత్రాలు (ప్రగతి పత్రాలు) అందజేసే ఆవిధానానికి స్వస్తి పలికి రెండేళ్లుగా విద్యార్థులకు ఆన్ లైన్ పద్ధతిలో ప్రోగ్రెస్ రిపోర్ట్ పత్రాలను అందజేస్తున్నారు. ఇందుకు సంబందించిన విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది.



2లో..



# బెట్టింగ్ మాఫియాపై.. పోలీస్ పంజా?

## "వార్త" కథనంతో కదిలిన పోలీసు యంత్రాంగం

- హుజూర్నగర్ పట్టణంలో బెట్టింగ్ నిర్వాహకుల స్థావరాలపై స్పెషల్ పోలీసుల దాడులు
- అనుమానితులను విచారిస్తున్న పోలీసులు
- కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగినట్లు గుర్తించిన పోలీసు యంత్రాంగం...?




హుజూర్నగర్ (గరిడేపల్లి), ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ మాఫియా పై పోలీసులు పంజా విసిరారు. హుజూర్నగర్ పట్టణంలో శనివారం రాత్రి స్పెషల్ పోలీసులఆధ్వర్యంలో బెట్టింగ్ నిర్వాహకుల స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బెట్టింగ్ కు పాల్పడుతున్న 9 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు

2లో..

# ఆర్టీసీ బస్ బోల్తా

- ప్రమాద సమయంలో బస్సులో 65 మంది ప్రయాణికులు
- సుమారు 10 మందికి తీవ్ర గాయాలు
- 30 మందికి స్వల్ప గాయాలు, ఒకరి పరిస్థితి విషమం
- హైదరాబాద్‌కు తరలింపు

గరిడేపల్లి(చింతలపాలెం) ప్రభాతవార్త

2లో..



# కుంభ... దృష్టి

- -డీసీసీబీ చైర్మన్‌కు చేరిన అక్రమాల చిట్టా
- -అక్రమాలపై నిగ్గు తేల్చాల్సిందేనని ఆదేశం
- -ఇంత జరుగుతున్నా.. ఏం చేస్తున్నారని మండిపాటు
- -అవినీతి రుజువైతే క్రిమినల్ కేసులు పెట్టాల్సిందే
- -ఎంతటి వారినైనా వదిలేది ... లేదు
- -ఉమ్మడి జిల్లాల డీసీవోల సమీక్షా సమావేశంలో స్పష్టమైన ఆదేశాలు జారి చేసిన చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

భువనగిరి, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో వెలుగు చూసిన అవినీతి అక్రమాల పరంపరపై ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి దృష్టి సారించారు. జిల్లాలోని పలు సహకార సంఘాల్లో వివిధ అంశాలకు సంబంధించి ఆడిట్ నిర్వాహకం ఫలితంగా జరిగిన అక్రమాల వ్యవహారాలపై ఆయన శాఖ పరమైన చర్యల కోసం ఆరా తీశారు.

2లో...

## ఇంటర్‌లో అంతర్గత మార్కులు

**(మొదటి పేజీ తరువాయి..)**

అమలు చేసేందుకు కార్యాచరణ రూపొంది స్తున్నారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతిలో అంతర్గత మార్కుల విధానాన్ని అమలు చేస్తున్నారు. ఒక్కొక్క సబ్జెక్టులో 100 మార్కులకు గాను 20 అంతర్గత మార్కులకు కేటాయించగా మిగిలిన 80 మార్కులకు ప్రశ్నాపత్రం ఇస్తారు. ఎక్కువ శాతం ప్రైవేటు పాఠశాలలు అంతర్గత మార్కుల విషయంలో లోపాలను చూపడంతో ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వము వచ్చే విద్యా సంవత్సరం నుంచి పదవ తరగతిలో అంతర్గత మార్కులను అమలు చేయవద్దని తొలగిస్తున్నట్లు జీవో కూడా జారీ చేసింది. ఈ క్రమంలో ఇంటర్మీడియట్లో అమలు చేయాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినప్పటికీ ప్రభుత్వము అంగీకరిస్తుందా అనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది. ఇక ఇంటర్మీడియట్లో ఆర్ట్స్ సబ్జెక్టులతో పాటు భాషా సబ్జెక్టుల్లో కూడా 20 అంతర్గత మార్కులు కేటాయించి మిగిలిన 80 మార్కులకు రాత పరీక్ష జరపాలని అధికారులు నిర్ణయించారు. కానీ ప్రభుత్వము అంగీకరిస్తుందా అనేది వేచి చూడాలి. కాగా 202324 విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఇంగ్లీషు సబ్జెక్టులో ప్రాక్టికల్ పరీక్షలు 20 మార్కులకు నిర్వహించారు. 202425 విద్యా సంవత్సరంలో ద్వితీయ సంవత్సరంలో ఆంగ్ల సబ్జెక్టుకు 20 మార్కులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాలేజీల్లో అమలు చేస్తున్న కోర్సుల్లో భాగమైన హెచ్ఈసీ, సిఇసి, ఎం ఇ సి తదితర గ్రూపుల్లో అంతర్గత మార్కులు ఇవ్వాలన్నదే ఇంటర్ బోర్డు ఆలోచన. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 1న ప్రారంభం కానుంది. జూనియర్ కళాశాల లు వేసవి సెలవులు అనంతరం జూన్ 1న ప్రారంభమవుతాయి. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్ పాఠ్య ప్రణాళిక లో మార్పులు చేసేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. నిపుణుల సిఫారసు మేరకు చర్యలు తీసుకుంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జూనియర్ కాలేజీలో ఎంపీసీ, బైపిసి కోర్సులకు ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి భౌతిక, రసాయనిక, జంతు , వృక్ష శాస్త్రాలకు ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఒక్కొక్క సబ్జెక్టుకు 30 మార్కులు ప్రయోగ పరీక్షలకు కేటాయించారు. వృత్తి విద్య కోర్సులకు సంబంధించి ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో ప్రయోగ పరీక్షలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ బైపీసీ గ్రూపుల్లో ఆయా సబ్జెక్టులకు ప్రయోగ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు చర్యలు తీసుకుంటుంది. ఒక్కొక్క సబ్జెక్టుకు ప్రథమ సంవత్సరంలో 15 మార్కులు ద్వితీయ సంవత్సరంలో 15 మార్కులు ప్రయోగ పరీక్షలకు కేటాయించనున్నారు. ప్రభుత్వము ఈ మేరకు బోర్డు అధికారుల ప్రతిపాదనను అంగీకరిస్తుందో వేచి చూడాల్సిందే. పదవ తరగతి అంతరగత మార్కులను ఎత్తివేసిన విధానాన్ని పరిశీలిస్తే ఇంటర్లో అంతర్గత మార్కుల విధానాన్ని ప్రవేశపెడుతుందా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఇక సిలబస్ లో కూడా వచ్చే విద్యా సంవత్సరం మార్పులు చేయనున్నారు. ఇంటర్ రసాయనిక శాస్త్రం సబ్జెక్టులో ఆరు అధ్యాయాలను ఎన్సీ ఈ ఆర్టీ తొలగించిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం ఇక్కడ కూడా తొలగించనున్నట్లు తెలుస్తుంది. గణితం, భౌతిక శాస్త్రంలో కూడా 15 నుంచి 20!! భారం తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. భౌతిక శాస్త్రంలో తొలగించే పాఠ్యాంశాల స్థానంలో కృత్రిమ మేధ, రోబోటిక్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించే సిలబస్ను చేర్చనున్నట్లు సమాచారం. సిలబస్ విషయంలో అన్ని రకాలుగా నిపుణులతో చర్చించిన మీదటే ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఏది ఏమైన వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ లో కూడా వినూత్న మార్పులు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతర్గత మార్కులు ప్రవేశపెడితే విద్యార్థులకు కొంత మేరకు ప్రయోజనం కలుగుతుంది. 20 మార్కులు కాలేజీల్లో లెక్చరర్లు వేసి పంపుతారు.

మిగిలిన 80 మార్కులకు ప్రభుత్వం నిర్ణయించిన మార్కులు తెచ్చుకుంటే విద్యార్థులు ఉత్తీర్ణులు కావడానికి తేలికగా ఉంటుంది. కానీ పదవ తరగతిలో అంతర్గత మార్కులను ఎత్తివేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయము జీవో జారీ చేయడాన్ని పరిశీలిస్తే ఇంటర్లో అంతర్గత మార్కులు ప్రవేశపెడతారా అనేది సందేహమే అనిపిస్తుంది. కాగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాలు రేపు ప్రకటించనున్నారు. మార్చి 5 నుంచి 20 వరకు వార్షిక పరీక్షలు జరిగాయి. ఆ తర్వాత వెంటనే సబ్జెక్ట్ వారిగా జవాబు పత్రాల మూల్యాంకనాన్ని పూర్తి చేశారు. ఏప్రిల్ 10 నాటికి జవాబు పత్రాల మూల్యాంకన ము పూర్తి గావించారు. మూల్యాంకనం పూర్తి చేసిన పది రోజుల్లో ఫలితాలను ప్రకటించేందుకు బోర్డు అధికారులు సిద్ధమయ్యారు. ఈనెల 22న ఫలితాలను మధ్యాహ్నం 12 గంటలకు ప్రకటించనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు ప్రకటించారు. ఫలితాల కోసం విద్యార్థు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## బెట్టింగ్ మాఫియా పై....... పోలీస్ పంజా........?

**(మొదటి పేజీ తరువాయి..)**

సమాచారం. ఈనెల 12న "వార్త" జాతీయ దినపత్రికలో "బెట్టింగ్ భూతం" అనే శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనికి స్పందించిన పోలీసు యంత్రాంగం జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ పోలీస్ బృందం బెట్టింగ్ మాఫియా పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిసింది. హుజూర్నగర్ పట్టణంలోని టీ సెంటర్లు, పాన్ షాపులు, హోటల్స్, న్యూడిల్స్ పాయింట్లు, బెట్టింగ్ కేంద్రాలుగా పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. శనివారం రాత్రి సీక్రెట్ ఆపరేషన్ లో భాగంగా స్పెషల్




పోలీస్ టీంకి ఈ బెట్టింగ్ నిర్వహిస్తున్న నిర్వాహ కులు దొరికినట్లు తెలిసింది. వీరి వద్దనున్న ఆధారాలు ఆధారంగా పోలీసుల విచారణలో కోట్లాది రూపాయలు లావాదేవీలు జరిగినట్లు గుర్తించినట్లు విశ్వసనీయ సమా చారం. బెట్టింగ్ బాబుల సమాచారంతో మరో 30 మంది కోసం పోలీసు బృందాలు వేట ప్రారంభించినట్లు తెలి సింది. ఈ బెట్టింగ్ సంస్కృతి ఇటీవల పల్లెలకు కూడా పాకింది. దీంతో ఎంతో మంది యువ కులు ఈ బెట్టింగ్ మాఫియా బారిన పడి లక్షల రూపాయలు పోగొట్టుకోవడమే కాకుండా కొంత మంది ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టు కొని పోలీసులు రంగంలో దిగడంతో బెట్టింగ్ మాఫియాలో విస్తు పోయే వాస్తవాలు వెళ్ళున్న ట్లు సమాచారం. నియోజకవర్గం లోని కొన్ని మండల కేంద్రాల్లోని టిఫిన్ సెంటర్లు, నూడిల్స్ సెంటర్లు, పాన్ షాప్ ల లో, మరి కొంతమంది ఏకంగా ప్రత్యేక గదులు ఏర్పాటు చేసుకుని ఈ బెట్టింగ్ కార్యకలాపాలను నిర్వహి స్తున్నట్లు విశ్వ సనీయ సమాచారం. పోలీసులు కూపి లాగు తుండడంతో బెట్టింగ్ మాఫియా కి సంబం ధించిన అనేక విషయాలు వెల్లడవు తున్నట్లు తెలిసింది. బెట్టింగ్ రాకెట్ గుట్టు పూర్తిస్థాయిలో తేటతెల్లం చేసేందుకు పోలీసు యంత్రాంగం విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

## కుంభ ... దృష్టి

**(మొదటి పేజీ తరువాయి..)**

మూడు జిల్లాలకు చెందిన డీసీవోలతో పాటు సీఈవోతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిధుల దుర్వినియోగ అంశాలపై ఆయన మండిపడినట్లు తెలుస్తుంది. సహకార సంఘాల్లో ఇష్టారీతిగా సిబ్బంది అక్రమాలకు పాల్పడుతుంటే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని డీసీవోలను ఘాటుగా మందలించినట్లు సమాచారం. ఇటీవల సహకార సంఘాల్లో నిబంధనలను తుంగలో తొక్కుతూ బైలా నిబంధనలను విస్మరిస్తూ లక్షల రూపాయలను స్వాహా చేస్తున్న వ్యవహారాలపై వార్త దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనాలను వారి ముందు ఉంచారు. అవినీతి వ్యవహారంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాల్సిందేనని డీసీసీబీ చైర్మన్ ఆదేశించారు. కొందరి స్వార్థం వల్ల, వక్రబుద్ధి వల్ల సహకార వ్యవస్థకే మచ్చ పడితే సహించే ప్రసక్తే లేదని జిల్లా చైర్మన్ హెచ్చరించారు. ఒకవైపు సహకార సంఘాలను బహుళ సార్థక సహకార సంఘాలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంటే సహకార సంఘాలను నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్న అక్రమార్కులపై వేటు పడాల్సిందేనని, అవసరమైన పక్షంలో బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన హెచ్చరించారు. సహకార చట్టం బైలాలను విస్మరించి అడ్డగోలుగా రికార్డులు సృష్టించి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు యాదాద్రి జిల్లాలో రోజుకు ఒక చోట వెలుగు చూస్తునే ఉన్న ఎందుకు విచారణ జరపలేకపోతున్నారని భువనగిరి సహకార శాఖ అధికారులను నిలదీసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. పెట్రోల్‌బంకుల, గోదాముల నిర్మాణాలు, ధాన్యం కొనుగోళ్ళ నిర్వహణ పేరిట అడ్డగోలుగా బిల్లులు సృష్టించి తప్పుడు రికార్డులతో యధేచ్ఛగా కొన్ని సహకార సంఘాల నిర్వాహకులు నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాతంగా 51 ఎంక్వైరీ విచారణను నిర్వహించాల్సిందేనని, విచారణ నివేదికను తప్పుదారి పట్టిస్తే బాధ్యులైన అధికారులు ఏ స్థాయిలో ఉన్నా శాఖ పరమైన చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. క్షేత్రస్థాయిలోని వ్యవసాయ రైతాంగానికి మెరుగైన సేవలు అందించేందుకు గత 20 యేండ్ల క్రితం వివిధ సంఘాల్లో విలీనమైన సొసైటీలను తిరిగి కార్యాచరణలోకి తీసుకుని వచ్చేందుకు అడుగులు వేస్తుంటే ఆడిట్ అధికారుల నిర్వాకంతో సహకార సంఘాలు దివాలా తీసే వైపు అడుగులు వేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇంజనీరింగ్ విభాగంలో తీరుతో చేపట్టే అభివృద్ధి పనుల్లో చేయని పనులు చేసినట్లు తప్పుడు రికార్డులు సృష్టించడంతో పాటు అందుకు అవసరమైన నకిలీ బిల్లులు సృష్టిస్తున్నారని, ఈ విషయం ఆడిట్ అధికారులకు తెలిసినా చూసి చూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారని అందుకు బాధ్యులైన అధికారులపై దృష్టి సారించి నిష్పక్షపాతంగా నిధుల దుర్వినియోగంపై నిగ్గు తేల్చాల్సిందేనంటూ మరోమారు జిల్లా చైర్మన్ హెచ్చరించడంతో ఉమ్మడి జిల్లా పరిధిలోని యాదాద్రి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల డీసీవోల గుండెల్లో రైళ్ళు పరిగెత్తిన పని అయ్యింది. సహకార సంఘాల్లో చోటు చేసుకుంటున్న అక్రమాలపై రోజురోజుకు ఆరోపణలు గుప్పుమంటున్నా ఎందుకు క్షేత్రస్థాయిలో విచారణ జరపడానికి వెళ్ళలేకపోతున్నారని, యాదాద్రి జిల్లా అధికారులను నిలదీస్తే సరైన సమాధానం చెప్పకపోవడంతో జిల్లా చైర్మన్ తనదైన శైలిలో స్పందించారు. అవసరం అనుకుంటే ఏ సొసైటీలో అక్రమాలు జరిగిన ప్రత్యేక విచారణ జరిపించి దుర్వినియోగం అయిన నిధులను రికవరీ చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదంటే స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడంతో నిధులు దుర్వినియోగం చేసిన సంఘటనలను ఎక్కడ తమ మెడకు చుట్టుకుంటాయోనని అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని కొన్ని సహకార సంఘాలను నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ, అందుకు సహకరించిన అధికారులపై ఆరోపణలు రావడంతో తక్షణమే స్పందించిన డీసీసీబీ చైర్మన్ బాధ్యులపై సస్పెన్షన్ వేటు వేసిన విషయం పాఠకులకు విధితమే. నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్న జిల్లా చైర్మన్ ఆలోచనలు మింగుడు పడని కొన్ని సహకార సంఘాల నిర్వాహకులు రాజకీయంగా ఒత్తిళ్ళు తీసుకువస్తుంటే అందుకు బాధ్యులైన నిర్వాహకులపై ప్రత్యేక విచారణ జరిపించి నిధుల దుర్వినియోగాన్ని కక్కించేందుకు మొగ్గు చూపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

## విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రోగ్రెస్ రిపోర్ట్ పత్రాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇప్పటికే నిర్మాణాత్మక (ఎఫ్ఏ), సంగ్రహణాత్మక (ఎస్ఏ) పరీక్షల ఫలితాలు సిద్ధంగా ఉన్నాయి. ఈనెల 20లోగా ఎస్ఏ2 పరీక్షల ఫలితాలను వెబ్సైట్ లో అప్ లోడ్ చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.

పాఠశాలలో ఇది వరకు విద్యార్థులకు నిర్వహించిన నిర్మాణాత్మక మూల్యాంకనం (ఎఫ్ఏ 1, 2, 3, 4), సంగ్రహణాత్మక మదింపు (ఎస్ఏ1, 2) మూల్యాంకనానికి సంబంధించిన ఫలితాల అప్ లోడ్ ప్రక్రియ పూర్తి కావొస్తోంది. పాఠశాల సముదాయంలో పని చేసే సీఆర్పీలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సహాయంతో మార్కులను ఆన్ లైన్ వెబ్ సైట్ లో నమోదు చేస్తున్నారు. సంగ్రహణాత్మక మధింపు 2 పరీక్షల జవాబుపత్రాలు ఉపాధ్యాయులు మూల్యాంకనం చేశారు. ఫలితాలను ఈ నెల 20లోగా ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. 21న ఆన్ లైన్ లో కార్డులు డౌన్ లోడ్ చేసుకుని మరోసారి క్రాస్ చెక్ చేసుకుని 23న తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి వారి సమక్షంలో ఆన్ లైన్ ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులు విద్యార్థులకు అందించేలా ఏర్పాటు చేస్తున్నారు.

**ఏప్రిల్ 24 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు**

ఏప్రిల్ 24 వ తేదీ నుంచి జూన్ 11 వరకు పాఠశాలలకు వేసవి సెలవులను ప్రకటిస్తూ రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. జూన్ 12వ తేదీన తిరిగి పాఠశాలలు పున: ప్రారంభం కానున్నట్లు తెలిపింది.

**ప్రతి విద్యార్థికి ప్రోగ్రెస్ అందించాలి : పానుగోత్ సైదానాయక్, మండల విద్యాధికారి, చిట్యాల**



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఆన్ లైన్ ప్రోగ్రెస్ రిపోర్ట్ పత్రాలు అందించేలా ఏర్పాటు చేస్తున్నాం. నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక పరీక్షలకు సంబంధించిన ఫలితాలను వెబ్సైట్ లో అప్ లోడ్ చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించాం. ఆన్ లైన్ లో ఆటోమేటిక్ గా ప్రోగ్రెస్ రిపోర్టులు జనరేట్ అవుతాయి. వీటిని డౌన్ లోడ్ చేసి ప్రింట్ తీసుకుని సిద్ధం చేసుకుని 23న తల్లిదండ్రులతో చివరి సమావేశం ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థికి ప్రోగ్రెస్ కార్డులు అందించాలి.

## ఆర్టీసీ బస్సు బోల్తా

**గరిడేపల్లి(చింతలపాలెం) ప్రభాతవార్త ఏప్రిల్ 20 :**



ఆర్టీసీ బస్సు అదుపు తప్పి బోల్తా పడిన విషాద ఘటన ఆదివారం సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల శివారులోని జెలోడు కుంట, సమీపంలో చోటు చేసుకుంది. ప్రయాణికులు, స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కోదాడ డిపోకు చెందిన ఆర్టీసీ మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో బస్సు నక్కగూడెం వెళ్తుంది. ఈ క్రమంలో చింతలపాలెం శివారులోని జెలోడు కుంట సమీపంకు రాగానే బస్సు స్టీరింగ్ రాడ్డు విరిగిందనట్లు, దీంతో బస్సు అదుపు తప్పి బోల్తా పడిందన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 65 మంది ప్రయాణికులు ఉన్నారని, వీరిలో సుమారు 10 మందికి తీవ్ర గాయాలు కాగా, సుమారు 25 నుండి 30 మందికి స్వల్ప గాయాలయ్యాయి అని తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు, స్థానికులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి , గాయపడిన ప్రయాణికులను 108 వాహనాలు, ప్రయివేట్ వాహనాలు ద్వారా మెల్లచెరువు,!!హుజూర్నగర్, కోదాడ, ఖమ్మం ఆసుపత్రులకు తరలించారు. సహాయ చర్యలు చేపట్టడంలో స్థానికులు, పోలీసులు కీలక పాత్ర పోషించడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనమును బస్సు ఢీ కొట్టడంతో బైక్ పై ఉన్నవారికి కూడా గాయాలయ్యాయి. మెల్లచెరువు మండలం శివ బాలాజీ తండాకు చెందిన బానోతు వెంకటేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రి నుండి హైదరాబాద్ కు తరలించినట్లు సమాచారం.కోదాడ రూరల్ ఎస్సై అనిల్ కుమార్ రెడ్డి , పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## క్రీస్తు చూపిన మార్గమే జీవన విధానంగా మార్చుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



ఏసుక్రీస్తు తన జీవితమే ఒక సందేశంగా క్రైస్తవ విశ్వాసులకు జీవన విధానంగా చూపారని విచారణ గురువులు ఫాదర్ మరయ్య అన్నారు. ఆదివారం క్రైస్తవులు నిర్వహించుకునే ఈస్టర్, పునరుత్థాన పర్వదినం పురస్కరించుకొని హుజూర్‌నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో ప్రత్యేక దివ్యబలిపూజ వందలాది క్రైస్తవ భక్తుల మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఫాదర్ మరయ్య ఈస్టర్ సందేశాన్ని తెలియజేస్తూ ఏసుక్రీస్తు తన జీవితాన్ని అర్పించడం ద్వారా సమస్త మానవాళిని వారి పాపాలు, కర్తల నుంచి విముక్తి పొందేలా అత్యున్నతమైన ప్రాణత్యాగం చేశారన్నారు. శిలువపై మరణం పొంది తిరిగి పునరుత్థానం ద్వారా మరణంపై విజయాన్ని సాధించి ఉన్నత జీవనమార్గం, సందేశంగా వినిపించారన్నారు. క్రీస్తు బోధనలు, జీవన విధానం ప్రతి ఒక ్కరికి అనుసరణీయమని తెలిపారు. ఈ ఆరాధన కార్యక్రమంలో సిస్టర్ సుపీరియర్ గాలి సుందరి, పుష్ప, బాలసుందరి, క్రైస్తవ క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

పట్టణంలోని తిలక్‌నగర్‌లో సిఎస్ఐ చర్చిలో ఏసుక్రీస్తు శిలువ వేయబడి 3వరోజు పునరుత్థానుడై తిరిగి వచ్చిన సందర్భంగా ప్రతి ఒక్కరు ఈస్టర్ పండుగను జరుపుకున్నారు. చర్చి పాస ్టర్ ఫ్రాంక్లిన్ ఈస్టర్ పండుగ విశేషాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోలపూడి పద్మ, కోలపూడి జ్యోతియోహాన్, జాన్‌వెసీ ,, జాన్‌రత్నం, రాగి విజయరాణి, ఏలియా, ఏసురత్నం, ఇమ్మానియేల్, కళ్యాణ్, దగ్గుపాటి సతీష్, సుదర్శనం, మామిడి అశోక్, రోజమ్మ, కోలపూడి రవి, బెంజి మన్, యాకోబు, శ్యామ్, ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో ఆదివారం పలువురు టిడిపి నాయకులు ఏపి ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోపాటు ప్రస్తుతం ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలుచేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలను అభివృద్ధి చేశారని కొనియాడారు. భగవంతుడు ఆ యనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారిపై వందలాది మందికి అన ్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు, చాగంటి వెంకటేశ్వరరావు, నేలపట్ల అంజయ్యగౌడ్, బెల్లంకొండ రామజో గి, ఇంజమూరి వెంకటయ్య, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధులు షేక్ అలీ, గార్లపాటి శ్రీనివాస్, నాయకులు పాశం శివ, ఉండేటి సతీష్, జంగమయ్య, ఎలక వెం కటేశ్వర్లు, ఇతర మండలాల నాయకులు పాల్గొన్నారు.

## సత్యనారాయణకు నివాళులు అర్పించిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 20*



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన కోనేటి సత్యనారాయణ అకాల మరణం చెందినారు. పలువురు నాయకులు ఆయన మృతదేమానికి పూలమాల వేసి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో నార్కెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ , సీనియర్ నాయకులు జాల సైదులు, మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీపతి గణేష్ , మధు , మల్లేష్ , అరుణ్ , ఉండ్రాతి సత్యనారాయణ , నిమ్మచ శెట్టి రాములు, కోనేటి శంకరయ్య , కోనేటి వెంకన్న, ఉండ్రాతి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్, బైకు నుఢీకొని యువకుడు మృతి



*మోత్కూర్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

మోత్కూర్ మండలం అనాజిపురం గ్రామ పరిధిలోని పత్తి మిల్లు వద్ద ట్రాక్టర్, బైకు నీఢీకొని బైక్ పై ప్రయాణిస్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం నిదానపురం గ్రామానికి చెందిన కాక గణేష్(23) వెంపటి గ్రామానికి చెందిన అచ్చుల సంపత్ తో కలిసి హైదరాబాద్ కు వెళ్తుండగా అనాజిపురం గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్, బైకును డీకోలనంతో ప్రమాదంలో కాక గణేష్ మృతి చెందాడు. బైక్ వెనుక కూర్చున్న సంపత్ కు స్వల్ప గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు స్థానిక ఎస్సై నాగరాజు తెలిపారు.

## గుర్తుతెలియని మృతదేహం

*మోత్కూర్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



మోత్కూరు మండలం పొడిచేడు గ్రామ బస్టాండ్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన సమాచారాన్ని తెలుసుకున్న మోత్కూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్థానిక ఎస్సై డి నాగరాజు దర్యాప్తు చేస్తున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు హైదరాబాద్ ప్రాంతానికి చెందిన ప్రమోద్ రెడ్డిగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. మృతికి కారణాలను దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు

## ట జడల రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న చిరుమర్తి



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 20*

తన 52వ జన్మదినాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారిని మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య దర్శించుకున్నారు. దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన పుట్టినరోజు సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. చెరువుగట్టు రామలింగేశ్వర స్వామి వారికి రాష్ట్రం నలుమూలలా భక్తులు ఉన్నారని, ముఖ్యంగా నల్లగొండ జిల్లా ప్రజలకు స్వామి వారిపై ప్రత్యేకమైన అభిమానం ఉన్నదని తెలిపారు. స్వామి వారి పైన ఉన్న నమ్మకంతోనే తన తల్లిదండ్రులు తనకు లింగయ్య అని నామకరణం చేశారని ఆయన పేర్కొన్నారు. చెరువుగట్టు లింగన్న ఆశీస్సులు, నకిరేకల్ ప్రజల దీవెనలతోనే తాను ఎంపీటీసీ స్థాయి నుండి ఎమ్మెల్యే వరకు ఎదిగానని తెలిపారు. తన 30 ఏండ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను, అవమానాలను, కష్టాలను చూశానని పేర్కొన్నారు, గెలిచినపుడు పొంగిపోలేదు, ఓడినపుడు చింతించలేదనీ, నాడైనా, నేడైనా ప్రజల పక్షానే పనిచేస్తున్నానీ, గెలిచినా, ఓడినా ప్రజల మధ్యే ఉన్నానని స్పష్టం చేశారు. తన జన్మదినం సందర్భంగా రాత్రి నుండి ప్రత్యక్షంగా పరోక్షంగా మరియు సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు, బోకెలు, బహుమతుల పేరుతో డబ్బులు వృధా చేయకుండా సామాజిక సేవకు వాటిని ఉపయోగించాలని వారి శ్రేయాభిలాషులకు, పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్‌షాక్‌కు గురై వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



చేపల వేటకు వెళ్లి విద్యుత్‌షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందిన ఘటనమిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో చోటు చేసుకుంది. మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐమల్లికంటి లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం..బొడ్డుపల్లి లక్ష్మినారాయణ(48) ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్నాడు. అదివారం గ్రామస్తులతో కలిసి చిల్లాపురం గ్రామ శివారులోని చెరువుకు చేపల వేటకు వెళ్లాడు. ఉదయంచెరువులో వలలు పర్చిన లక్ష్మినారాయణ మధ్యాహ్నాం వాటిని తెచ్చేందుకు వెళ్తున్న క్రమంలో విద్యుత్ మోటర్ స్టాటర్‌కు బిగించిన వైరు ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడుమధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## , విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

*మాడుగులపల్లి, ఏప్రిల్ 20ప్రభాత వార్త*



మండలం లోని గండ్ర వానిగూడెం గ్రామశివారు లో అనిల్ రెడ్డి అనే ఇటుకల బట్టి వ్యాపారి వద్ద, కూలిగా పనిచేస్తున్న హేమసాగర్ పాటిల్ తండ్రి కబీ రాం పాటిల్ వయసు( 21) ముంగర్ గ్రామం, గరియాబంద జిల్లా, ఛత్తిస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి, తడి చేతులతో సెల్ ఫోన్ చార్జింగ్ పెడుతుండగా విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, మృతుడి సోదరి సునీత పాటిల్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.


## ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 8 మంది అరెస్ట్

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :*

క్రికెట్, రమ్మీ, లోగన్ కప్పు ఆటల పై ఆన్ లైన్ నందు బెట్టింగ్ పందాలు నిర్వహిస్తున్న 8 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు హుజూర్ నగర్ ఎస్సై జి ముత్తయ్య ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్, మేళ్లచెరువు, విజయవాడ, రాయిని గూడెంలకు చెందిన షేక్ ఖలీముద్దీన్, పొట్టి కోటయ్య, షేక్ అయూబ్ పాషా ,పొట్టేపంగు కాటయ్య, తోడేటి గోపికృష్ణ, తిరుమలశెట్టి రామమోహ న్ రావు, సాముల నర్సింహా రెడ్డి, వాడపల్లి నర్సింహారావు లు గత కొంత కాలంగా ఆన్ లైన్ నందు ।శిలి మ్యాచ్ లకు బెట్టింగ్ పందాలు నిర్వహిస్తు న్నారని తెలిపారు. ఆదివారం సాయంత్రం పై 8 మంది నల్లగొండ పాన్ షాప్ వద్ద వచ్చి అందరూ కలిసి బెట్టింగ్ పెట్టి వచ్చిన డబ్బులు పంచుకుందామని అలాగే ఆదివారం మద్యాహ్నం జరుగుచున్న పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగూ ళూర్ మ్యాచ్ పై బెట్టింగ్ కు పాల్పడు తున్న విషయం నమ్మదగిన సమాచా రం మేరకు పాన్ షాప్ వద్దకు వెళ్లి వారి ని అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి 8 సెల్ ఫోన్స్ తో పాటు రూ 3,400 నగదు సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు

## అధికారులు జర పట్టించుకోండి.....

*నార్కట్‌పల్లి ప్రబాతవార్త ఎప్రిల్ 20*



అధికారులు తమ గోడును జర పట్టించుకొని తాము పడుతున్న బాధలకు ఏదైనా పరిష్కారం చూపాలని కోరుతున్నారు నార్కెట్పల్లి పట్టణంలో తొమ్మిదో వార్డు ప్రజలు. ఇటీవలి కొంత కాలం నుండి వార్డులో కోతుల స్వైర విహారం చాలా దారుణంగా ఉందని, దయచేసి గ్రామపంచాయతీ ఈవో పట్టించుకోవాలని విన్నపాలు చేస్తున్నారు. ఉదయం చిన్నపిల్లలు, పెద్దలు ఎవ్వరూ కూడా ఇంటి నుండి బయటకు రావాలంటేనే భయపడుతూ ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి లోపలకు వచ్చి వీరంగం సృష్టించడమే కాకుండా రోడ్డు పైన వెళుతున్న వారిని సైతం కోతులు వదలడం లేదని, తమ బాధలకు ఏదైనా పరిష్కారం చూపాలని అధికారులను కోరుతున్నారు. ఈ కోతులు వృద్ధులని పిల్లలని కరుస్తున్నాయి కావున ఈవో గారు తొందర త్వరగా స్పందించి ఈ కోతులని పార ద్రోలడానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు వార్డు ప్రజలు. కోరుకుంటున్నాము

# బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన టిడిపి

*నడిగూడెం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:*

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ,జిల్లా, మండల నాయకులు పలువురు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీ చెక్కుచెదరలేదన్నారు .రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తుందన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు.



అనంతరం స్వీట్లు, పులిహార ప్యాకెట్లు ,అదేవిధంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మాజీ ఆర్గనైజర్ కార్యదర్శి ముత్తినేని సైదేశ్వర రావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి భయ్యా నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కొల్లు నర్సయ్య, వాణిజ్య సెల్ మాజీ కార్యదర్శి కోడే వాసు, టీఎన్ఎస్ఎఫ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సీమ మహేష్, చిలుకూరు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సాతులూరి గురవయ్య, మాజీ జిల్లా ఆర్గనైజర్ కార్యదర్శి గుండు నాగేశ్వరరావు, మండల మాజీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్, సీనియర్ పార్టీ నాయకులు దేవరంగుల వీరన్న, టిడిపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోవిందు, సీతయ్య, లింగయ్య శివ, వల్లపురం గ్రామ శాఖ అధ్యక్షులు వట్టికూటి నరసయ్య, కందిబండ అచ్చయ్య, కరివిరాల గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల సైదులు, గోపాలపురం గ్రామ శాఖ అధ్యక్షులు గోలి వెంకటి, వివిధ గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చెయ్యాలి
## మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్



*మునగాల ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

ఏప్రిల్ 27న వరంగల్లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభ జయప్రదానికై పార్టీ శ్రేణులు వేలాదిగా తరలి రావాలని కోదాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు, ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలోని పార్టీ శాఖలు పెద్ద ఎత్తున జన సమీకరణ నిర్వహించాలని ,వేలాదిగా వరంగల్ రజితోత్సవ బహిరంగ సభకు తరలి రావాలని వారు పార్టీ శ్రేణులకుపిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రస్థానాన్ని ఘనంగా నిర్వహించేందుకు వరంగల్ వేదికగా ఈనెల 27న నిర్వహించనున్న రజితోత్సవ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 27న ఆయా గ్రామాలలో పార్టీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలోబిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోగరు. రమేష్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మునగాల,తాడ్వాయి, ఆకుపాముల పిఏసిఎస్ చైర్మన్ లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, రామిరెడ్డి, ఉడుం కృష్ణ, ఎల్పి రామయ్య, లాక్య నాయక్, నాగిరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



*మునగాల ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్ణాంధ్ర రథసారధి అమరావతి రూపశిల్పి ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు గారు 75వ జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ శ్ ఓరుగంటి ప్రభాకర్ జిల్లా పార్టీ మాజీ కార్యదర్శి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తేవాలన్నారు. చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడిచేందుకు కార్యకర్త సిద్ధం కావాలన్నారు. తొలుత మండల పరిధిలోని ముకుందాపురంలోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. రాష్ట్ర ఎస్ఎస్సి కార్యవర్గ సభ్యులు శ్రీమన్నారాయణ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్ రావు పూర్ణ శంకర్ వసంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంతాపం



*నడిగూడెం, ఏప్రిల్ 20,(ప్రభాతవార్త)*

మండలం కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ వార్డ్ సభ్యురాలు వేపూరి చిట్టెమ్మ మృతి బాధాకరమని కోదాడ టౌన్ ఉపాధ్యక్షుడు వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చిట్టెమ్మ చిత్రపటానికి ఆదివారం పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ వార్డ్ సభ్యురాలుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలుగా మండల మహిళా అధ్యక్షురాలుగా క్రమశిక్షణ కార్యకర్తగా నీతి నిజాయితీగా పార్టీ బలోపేతం కోసం అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి గ్రామంలో మండల లో పార్టీ జెండాను వదలకుండా చివరి శ్వాస వరకు పార్టీని నమ్ముకున్న నిజమైన కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు .చిట్టెమ్మ ఆత్మ శాంతి చేకూరాలని ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు . అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిబండ నాగిరెడ్డి సుందరి వెంకటేశ్వర్లు రమేష్ కుటుంబ సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ మండల ఉపాధ్యక్షుల దున్న శ్రీనివాస్ రాములు సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ర్యాంక్ లు సాధించిన ఎన్ ఆర్ ఎస్



*కోదాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :*

శుక్రవారం రాత్రి ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారనీ కళాశాల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్, ప్రిన్సిపల్ వేణులు తెలిపారు. కళాశాల కు చెందిన కొండా నాగమహేశ్ జాతీయ స్థాయిలో 207 వ ర్యాంక్, పోషం సాయి రవితేజ జాతీయ స్థాయిలో 1450 ర్యాంక్ లను సాధించినట్లు తెలిపారు .తమ కాలేజ్ స్థాపించిన మొదటి బ్యాచ్ లోనే జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉందని అన్నారు. తమ కళాశాల లో పని చేస్తున్న సిబ్బంది బోధన, విద్యార్థుల ప్రతిభతో ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. అదే విధంగా కళాశాల కు చెందిన ఆంగోతు స్వాతి జాతీయ స్థాయిలో 12,950, ఎల్. మున్నా 15,622, బీ. ఈశ్వర్ నాయక్ 17,466, కొలిశెట్టి వంశీ లు జాతీయ స్థాయిలో 21,321 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్, డైరెక్టర్, ప్రిన్సిపాల్ , అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## కోదాడ




## మండలంలో ఘనంగా ఈస్టర్

*నడిగూడెం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:*

నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో ఈస్టర్ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు నిర్వహించారు. నడిగూడెం, చాకిరాల, రత్నవరం, సిరిపురం, రామాపురం, శ్రీరంగాపురం, బృందావనపురం, వేణుగోపాల పురం తదితర గ్రామాలలో చర్చిలలో వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిలలో ఏసుప్రభు శిష్యుల పాదాలు కడిగి సేవ చేసిన విధంగా ఈస్టర్ సందర్భంగా పాదశుద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. మరణం పై యేసు గెలిచిన విజయోత్సవంగా ఏసుక్రీస్తు పునరుత్తానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఈస్టర్ పండుగ జరుపుకుంటారని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు మరణం పై విజయమే ఈస్టర్ అని పాస్టర్లు అన్నారు. చర్చలలో పాదశుద్ధి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శీతల పానీయాలకు పెరిగిన డిమాండ్

*నడిగూడెం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:*

ఎండల తీవ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ కు చేరాయి. ఉదయం 9 దాటగానే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీనికి తోడు ఉబ్బ తీవ్రంగా ఉంది. విద్యుత్తు వినియోగం కూడా పెరిగింది. గృహాల్లో ప్రజలు కూలర్లు ఏసీలకు అతుక్కుపోతున్నారు. 10 నిమిషాలు విద్యుత్తు లేకపోతే అల్లాడిపోతున్నారు.ఎండ వేడిమి , ఉబ్బకు తట్టుకోలేక పోతున్నారు. విద్యుత్ వినియోగము పెరిగింది. అంతేకాకుండా శీతల పానీయాలకు గిరాకి పెరిగింది. వెంటవెంటనే దాహం వేస్తుంది. దీంతో శీతల పానీయాలు సేవిస్తున్నారు. చల్లటి నీటికి గిరాకి పెరిగింది. ఈ క్రమంలో గ్రామాల్లో కొత్తగా శీతల పానీయాల దుకాణాలు వేలుస్తున్నాయి. సీజన్ కావడంతో నాలుగు పైసలు సంపాదించుకోవాలని పలువురు జ్యూస్ దుకాణాలను ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్నారు. అడుగడుగునా శీతల పానీయాల ఎదుకాణాలు దర్శనమిస్తున్నాయి. పలు గ్రామాల్లో స్వచ్ఛందంగా సంస్థలు ముందుకొచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడు తున్నాయి. మే నెలలో ఎండలు మరింత తీవ్రంగా ఉండనున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వడదెబ్బ సోకకుండా జాగ్రత్త పడాలని వైద్యాధి కారులు సూచిస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నడిగూడెం, ఏప్రిల్ 20 , ప్రభాతవార్త:*

మండలంలోని నడిగూడెం, కరివిరాల విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్కో ఏఈ కె. సైదయ్య తెలిపారు. నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ రత్నవరం, నడిగూడెం వ్యవసాయ ఫీడర్స్, కరివిరాల సబ్ స్టేషన్ పరిధిలో కాగిత రామచంద్రపురం 11 కెవి ఫీడర్ లైన్స్ కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు నడిగూడెం, రత్నవరం, కాగిత రామచంద్రపురం గ్రామాలలో విద్యుత్ సరఫరాలోఅంతరాయముకలగనున్నందుననసహకరించాలని కోరారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో కోదాడ క్రీడాకారుల ప్రతిభ.



*కోదాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:*

తెలంగాణ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ 2025 పోటీల్లో కోదాడ ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు పలు పథకాలను సాధించినట్లు కోచ్ ఖ్యాతి ఆదివారం తెలిపారు. హైదరాబాదులో శుక్ర, శనివారాల్లో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సూర్యాపేట జిల్లా కోదాడ ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ లో శిక్షణ పొందిన 14 మంది క్రీడాకారులు పాల్గొని ఓవరాల్ గా రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు. వీరిలో సాధిఖ్, పవిత్ర, సౌజన్య రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో కాంస్య పతకం అందుకున్నారు. లక్ష్మీ ్ర ప్రసన్న, విజయ, మహేశ్వరి, వర్షిత, ఖాతిజాబేగం లు గోల్డ్ మెడల్ అందుకోగా ఊహవిజేత, గౌరీ, అనూష లు వెండి పతకాలను తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసి యేషన్ స్టేట్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్అందచేశారు. తన అకాడమి నుంచి క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.

# సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వార్షికోత్సవాని విజయవంతం చేయాలి

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 8 వార్షికోత్సవన్ని విజయవంతం చేయాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నేతలు వంగ శ్రీనివాస్, అంబటి రవి కిరణ్ అన్నారు. మండల కేంద్రానికి విచ్చేసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నేతల ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువలతో సత్కరించి భువనగిరి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా 8 వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నేతలు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులు, తనిఖీల పేరిట జరుగుతున్న అవమానాలను వారికి వివరించారు. ప్రభుత్వం చొరవ తీసుకుని మమ్ములను కాపాడాల్సిన బాధ్యత మీదే అని పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి విజ్ఞప్తి చేశారు. వారు మాట్లాడుతూ వార్షికోత్సవ కార్యక్రమానికి తప్పకుండా వస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ వైద్యుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కారం చేయడానికి నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. గ్రామీణ



వైద్యులకు మా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉపేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, బత్తిని ఉప్పలయ్య గౌడ్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి అంబటి రవి కిరణ్, మండల ప్రచార కార్యదర్శి మస్కు నరేందర్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు తవిటి అచ్చయ్య, శ్రీరాముల అత్రి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి, అక్రమాల అభియోగాలపై విచారణ

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ఎండి హైమద్ గ్రామంలోని గృహ నిర్మాణల అనుమతులు, దుకాణాల లైసెన్స్ లు, పన్నుల వసూలు వివరాలను తెలుపాలని కోరుతూ సమాచార హక్కు చట్టం ద్వారా నెల రోజుల క్రితం సంబంధిత అధికారులను కోరారు. మండల స్థాయి అధికారులు స్పందించకపోవడంతో అక్రమాలపై కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. దాంతో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 8వ తేదీన గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపిడివో రాములు నాయక్, ఎంపీఓ పద్మావతి విచారణ చేపట్టరు. అనంతరం వారు మాట్లాడుతూ పిర్యాదుదారుడు చేసిన వివరాలకు సంబంధించిన రికార్డులు అందుబాటులో లేవని, సంబంధిత రికార్డులన్ని జిల్లా అధికారి కార్యలయంలో ఉన్నాయని తెలిపారు. త్వరలోనే రికార్డులను తీపించి వివరాలను తెలియజేస్తున్నారు. కానీ దాదాపుగా దరఖాస్తు చేసుకొని 3 నెలలు పూర్తి కావస్తున్న నేటికీ గ్రామపంచాయతీ కి సంబంధించిన ఎటువంటి రికార్డుల వివరాలను ఇవ్వలేదున్నారు. వాటిపై విచారణ పేరుతో సమయం వృధా చేస్తూ కాలయాపన చేస్తున్నారనీ, ఎవరిని కాపాడడానికి పంచాయతీ సెక్రెటరీ, మండల పరిషత్ అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా 3 రోజులలో అడిగిన వివరాలను ఇవ్వకపోతే కోర్టుకు వెళ్లడానికి కూడా వెనకాడమని హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసి ప్రతివాదులుగా ఎంపీవో, ఎంపీడీవో, పంచాయతి సెక్రటరీలను కూడా చేరుస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కొందరు నాయకులు అక్రమాలపై పోరాడుతున్న మా విద్యార్థి నాయకులను అధికార బలంతో బెదిరింపులకు, దాడులకు ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, వెయ్యి మందితో ఆత్మకూరు(ఎం)లో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు కండువాలేని కాంగ్రెస్ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఇదేవిధమైన నిరక్ష ్యం కొనసాగితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు ప్రతి కంఠం.శాంతన్ రాజు, నియోజకవర్గా నాయకులు రాగిరు నరసింహ, నియోజక యువజన వర్గ ప్రధాన కార్యదర్శి మహ్మద్, పట్టణ విద్యార్థి అధ్యక్షులు గడ్డం సతీష్, మండల యువజన నాయకులు పంజల రాజు, పంజల సాయి తదితరులు పాల్గొన్నారు.

# తులసి వనంలో గంజాయి మొక్కలు


## కూకటి వేళ్ళతో పెకిలించాలి ఐద్వా జాతీయ నాయకురాలు జ్యోతి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 20 తర్వాతవార్త:*

తెలంగాణ సాయుధ పోరాటం నడిపి నిజాం రజాకార్,దొరలను తరిమిన గడ్డపై తులసి వనంలో గంజాయి మొక్కల లాగా మతోన్మాద పార్టీలు పాగా వేయడంకోసం ప్రయత్నిస్తున్నాయని మతోన్మాద పార్టీ లను కూకటివేళ్లతో పెకిలించివేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) జాతీయ నాయకురాలు జ్యోతి దేశ మహిళకు ,ప్రజలకు పిలుపునిచ్చారు.మహిళా హక్కుల పరిరక్షణ కోరుతూ ఐద్వా రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర యాత్ర శనివారం రాత్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా అంబేద్కర్ విగ్రహం నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రిన్స్ చౌరస్తాలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన సభ నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జ్యోతి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి దేశంలో మహిళలపై లైంగిక వేధింపులు ,హింస పెరిగిందని బీజేపీ పాలిత రాష్ట్రం మణిపూర్ నడి బజారులో భారత మతాలను నగ్నంగా ఊరేగించిన ఘటనలో యావత్ దేశం సిగ్గుతో తలదించుకుందని గుర్తుచేశారు.నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో సమాచారం ప్రకారం రోజు 86 మంది మహిళలపై అఘాయత్యాలు జరుగుతున్నాయని,దేశంలో ప్రతి 17 నిమిషాలకు ఒక భారత మాతపై అఘాయిత్యం జరుగుతున్నదని బిజెపి పాలనకు ఈ ఘటనలే నిదర్శనమన్నారు. రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షులు, బిజెపి నాయకులు బ్రీజ్ భూషణ్ సింగ్ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డప్పటికీ కనీసం అతనిని మోదీ ప్రభుత్వం శిక్షి ంచలేదని ఈ సంఘటన బిజెపి పాలనకు నిజస్వరూపమని తెలియ జేశారు.ఐద్వా రాష్ట్ర కార్యదర్శురాలు మల్లు లక్షి ్మ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కావాలని మనువాద సిద్ధాంత బిజెపి చెప్తుందని కానీ నేడు కాలం మారిందని మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలియజేశారు.మోడీ ప్రభుత్వం మహిళల శ్రమ దోపిడీ కోసం 12 గంటలు లేబర్ కోడ్ ల రూపంలో తీసుకొచ్చారని దీనికి వ్యతిరేకంగా మహిళలు హక్కుల కోసం ఎనిమిది గంటల పని కోసం సావిత్రి బాయిపూలే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆశాలత, జిల్లా అధ్యక్షురాలు రామేశ్వరి , జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి లు పాల్గొనగా ఐద్వా జాతాకు సంఘీభావంగా వ్యకాస జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ , సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , సిఐటియు టౌన్ కార్యదర్శి గంధమల్ల మాతయ్య తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి వార్త



# అంద్దంకి,అంజన్ కుమార్ యాదవ్ లపై బిజెపి నాయకుల ఫిర్యాదు

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*




భారత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డిల పైన అనుచిత వాక్యాలు చేసిన అంద్దంకి దయాకర్, అంజన్ కుమార్ యాదవ్ లను వెంటనే అరెస్టు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆత్మకూరు(ఎం) పోలీస్ స్టేషన్ లో బిజెపి మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ గౌరవప్రదమైన పదవిలో ఉండి అనుచిత వాక్యాలు చేయడం చాలా దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారి సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, టౌన్ ఉపాధ్యక్షులు నర్సింగరావు, బూత్ అధ్యక్షులు హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సం జనజీనం అతలాకుతలం

### . భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై విరిగిపడిన వృక్షాలు ..రాకపోకలకు అంతరాయం.

*వలిగొండ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*





: అకస్మాత్తుగా సాయంత్రం నాలుగు గంటల సమయంలో గాలి వాన బీభత్సం సృష్టించగా మండలంలోని టేకుల సోమవారం గ్రామం వద్ద భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద వృక్షాలు విరిగి పడగా రాకపోకలకు అంతరాయం ఏర్పడినది. గాలి వాన ఉరుములు మెరుపులు సంభవించి వాతావరణం ఒక్కసారిగా మార్పు రావడంతో జనజీవనం భయభ్రాంతులకు గురి అయ్యారు. వాహన చోదకులు కూడా భయభ్రాంతులకు గురి అయి వాహనాలను పక్కకు నిలిపివేశారు. సమాచారం తెలిసిన స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని విరిగిపడిన చెట్లను తొలగించే ప్రయత్నం చేస్తూ రాకపోకలు కొనసా గించారు. అదేవిధంగా పైల్వాన్ పురం గ్రామంలో కూడా గాలివాన బీభత్సంతో భారీ వృక్షాలు విరిగిపడ్డాయి.

## పట్టణ ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 20



నార్కట్‌పల్లి మండల పట్టణ ప్రజలకు నాన్‌యమైన సేవలందించి అందరి మన్ననలను పోందుతూ ఆర్థికంగా ఎదగాలని ఆశీస్సులు అందించారు మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్.ఆదివారం పట్టణం లో (చిన్న నారాయణ పురం )రోడ్డు ప్రక్కన మహా లక్ష్మి ల్యాబ్ సెంటర్‌ని ఆయన నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయితీ తాజా మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్నతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి మాట్లాడారు.కార్యక్రమంలో మైనారిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్వర్ భాయ్, సినియర్ నాయకులు మాదాసు నరసింహ, మట్టపల్లి నాగరాజు. దాసరి యాదయ్య,తదితరులు పాలుగోన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 20

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిరుమర్తి లింగయ్య పుట్టిన రోజు సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తమ అభిమాన నాయకుని జన్మదిన వేడుకలలో పాల్గొనడానికి నియోజవర్గం నలుమూలలనుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా క్యాంపు కార్యాలయానికి తరలి వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.వెల్లువెత్తిన అభినసంద్రాన్ని చూసి చిరుమర్తి భావుకులయ్యారు.తమ పార్టీ శ్రేణులు, ప్రజల శ్రేయస్సు కొరకు ఎల్లవేళలా కృషి చేస్తూనే ఉంటానని, తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండనరేందర్ రెడ్డి , నకిరేకల్ నియోజకవర్గ జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పుట్టినరోజు అన్నదానం



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 20

ప్రతి రోజు పేదలకు ఒక్క పూటైనా కడుపునిండా అన్న పెట్టాలన్న సంకల్పంతో నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలో మనం స్వచ్ఛంధ సంస్థ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 234వ రోజున మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పుట్టినరోజు సందర్భంగా నార్కెట్ పల్లి మాజీ వార్డు మెంబర్ బండారు రామలింగం 100 మందికి నిరుపేదలకు, నిస్సయులకు, బాటసారులకు, అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ స్ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు మాట్లాడుతూ మనం అందరం ప్రతి కార్యానికి నిరుపేదలకు, ఇతరుల కడుపు నిండేలా కార్యక్రమం చేపట్టాలి అని కోరుకుటున్నారూ .

## సత్యనారాయణకు నివాళులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 20

పట్టణానికి చెందిన కోనేటి సత్యనారాయణ అకాల మరణం చెందినారు.ఆదివారం ఆయన మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్.ఆయన వెంట మాదాసు నరసింహ ,సర్వర్ బాయ్, మట్టపల్లి నాగరాజు ,షరీఫ్ బాయ్ ,జానీ బాయ్ ఉన్నారు.

## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



గట్టుప్పల్,20ఏప్రిల్,ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,అపర భగీరథుడు,భవిష్యత్ తరాలకు దిక్సూచి ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని మునుగోడు నియోజకవర్గం ముఖ్య అతిథులు టిడిపి రాష్ట్ర నాయకులు గోసుకొండ వెంకటేష్,6 మండలాల పార్లమెంట్ కన్వీనర్ వేణుగోపాల్ రెడ్డిలు అన్నారు.ఆదివారం ఏపి సిఎం చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా హాజరై జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు గడ్డం కృష్ణయ్య,కార్యదర్శి ఎండి పాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,మిఠాయిలు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ అడహక్ కమిటి సభ్యులు ఎండి శరీఫ్,నాంపల్లి టిడిపి అధ్యక్షులు మొగుదాల పార్వతమ్మ,మర్రిగూడ టిడిపి అధ్యక్షులు దోమల వెంకన్న,కార్యదర్శి పుప్పల యాదయ్య,మునుగోడు టిడిపి అధ్యక్షులు పందుల రాములు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నర్సింహ,రాములు,రాజు,నర్సింహ్మ,తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం

గట్టుప్పల్,20ఏప్రిల్,ప్రభాతవార్త:



గట్టుప్పల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ మునుగోడు మాజీ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పిలుపుమేరకు సోమవారం ఉదయం గట్టుప్పల్ ఫంక్షన్‌హాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మర్రిగూడ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్ తెలిపారు.ఈ సమావేశానికి గట్టుప్పల్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,సొసైటీ చైర్మన్లు,డైరెక్టర్లు,వార్డు మెంబర్లు,పార్టీ క్రియాశీలక నాయకులు పాల్గొనాలని ఆయన అన్నారు.

## మండలంలో ఈదురుగాలుల భీభత్సం



చింతపల్లి,20ఏప్రిల్,ప్రభాతవార్త:

చింతపల్లి మండలం మాల్ పట్టణంలో ఆదివారం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.ఈదురుగాలులకు చెట్లు,విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.ఇంటి పైకప్పు రేకులు గాలికి ఎగిరిపోయాయి.విద్యుత్ వైర్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పాడింది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతోపాటు,పలు కాలనీలో చెట్టు వేర్లతో సహా కూలిపోయాయి.పలు వాణిజ్య వ్యాపార సంస్థల నేమ్ బోర్డులు ఊడిపడ్డాయి.

## ఘనంగా ఈస్టర్ పండుగ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 20



ఆదివారం ఈస్టర్ పండుగ సందర్బంగా స్థానిక జయరాజ్ పాస్టర్ చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు జరిగినవి.స్థానిక ఎస్సై డి.క్రాంతి కుమార్ , తాజా మాజీ ఎంపీటీసిల జిల్లా ఫోరమ్ ల అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి , నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, మాజీ వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీనివాస్, మట్టిపల్లి రాజు తదితరులు వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రంలో చలివేంద్రం




చండూరు,20ఏప్రిల్,ప్రభాతవార్త:

మండలంలోగల కొండాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆదివారం టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్‌రామ్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నిర్వాహకులు బొబ్బల మురళి మోహన్‌రెడ్డితో కలిసి చండూరు రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ డోలె నర్సాజీ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని చలివేంద్రం ఏర్పాటు చేసి త్రాగునీరు అందించే మంచి నిర్ణయం తీసుకున్నారని ఫౌండేషన్ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఫౌండేషన్‌వారికి ,డైరెక్టర్‌కు రైతులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు,ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,ఇరిగి శివ,ముక్కాముల సైదులు,సిలువేరు శంకరయ్య,ఉప్పునూతల చంద్రయ్య,గిరి సత్తయ్య, గునగంటి లింగయ్య,గిరి శివ,కొత్తపల్లి కృష్ణయ్య,కొత్తపల్లి రవి,కొమ్ము నరసింహ,ఒర్సు శ్రీను, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

చండూరు,20ఏప్రిల్,ప్రభాతవార్త:



చండూరు పట్టణంలో గల సర్దార్ పటేల్ కాలనీలో గత ఐదు ఆరు నెలలుగా లో వోల్టేజి సమస్యతో ప్రజలు సతమవుతున్నారని ఆ కాలనీకి చెందిన మాదగోని ప్రతాప్ ఆవేధన వ్యక్తం చేశారు.వేసవికాలం ప్రారంభం నుంచి ఈ సమస్య ఎక్కువైందని, లోవోల్టేజితో ఫ్యాన్లు,కూలర్లు,ఫ్రిడ్జ్‌లు సమర్ధవంతంగా పని చేయడంలేదని తెలిపారు.ఇంటిలో ఉన్న చిన్న నీటి మోటార్లు పని చేయడంలేదని,లో వోల్టేజి కారణంగా గృహ విద్యుత్ ఉపకరణాలు కాలి పోవడం జరుగుతుందని తెలిపారు.విద్యుత్ అధికారులు కొత్త ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



చింతపల్లి,20ఏప్రిల్,ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను మండలంలోని టిడిపి నేతలు ,కార్యకర్తలు, అభిమానులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.మరోవైపు ఆలయాల్లో నేతలు ప్రత్యేక పూజలు చేశారు.చింతపల్లి మండల పరిధిలోని మాల్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చంద్రబాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. భావితరాలకు ఈ దేశానికి ఆయన సేవలు ఎంతో అవసరమన్నారు.తెలుగు రాష్ట్రాల ప్రజలను సమాన దృష్టితో చూస్తూ ఎల్లప్పుడూ విద్య,వైద్యం ,ఉద్యోగం,ఆర్థిక రంగాల్లో రాణించాలని తపించే నాయకుడని కొనియాడారు.ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దోటి సంతోష్,డా.పొట్టబత్తుల విజయ్ కుమార్,ఉప్పల రమేష్,సిద్దగొని నరసింహ,దొడ్డి శ్రీను,ఎదుల బాలయ్య,ఎదుల సాలయ్య ,సూరి ముత్యాలు,చింతల జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నకరేకల్ లో ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు....!!

## తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య ఆధ్వర్యంలో.....!!

*నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 20 :*

తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం పురస్కరించుకొని నకిరేకల్ మేయిన్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెవద్ద కేక్ కట్ చేసి ఆయన ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు ఎన్నెన్నో జరుపుకొని ఆయురారోగ్యాలు,



అష్టైశ్వర్యాతో,సుకసంతోషంగ నిండు నూరేళ్ళు జీవించాలని ఇంకా తెలుగు ప్రజలకు ఎన్నో సేవలు చేయాల్సిన అవసరం ఉందని, భగవంతుడు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ఆభగవంతున్ని కోరుకోవడం జరిగినది, ఈ జన్మదిన వేడుక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ యాతాకుల అంజయ్య భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ అధికార ప్రతినిధి శ్రీ నక్కారాంభనేష్ మదిరాజ్ నకిరేకల్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మంగలి పల్లిగ్రామ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ అంతటి రాములు గౌడ్ గారు, మాజీ రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ దొమ్మాటి సైదులు గౌడ్ ,చిట్యాల మండలం పార్టీ మాజీ అధ్యక్షులు చిన్న కార్తీ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ గంగపురం భాస్కర్ గౌడ్ నకిరేకల్ పట్టణ ఉపాధ్యాయులు శ్రీ గాదగోని ఏడుకొండలు,నకిరేకల్ పట్టణం ప్రధానకార్యదర్శి శ్రీ యస్ కే లతీఫ్, నాయకులు పోనుగోటి లింగయ్య, కార్యదర్శి శ్రీ నర్సయ్య, పాల్గొన్నారు.

# వికేఆర్ ఫంక్షన్ లో ఘనంగా చిమర్తి లింగయ్య పుట్టినరోజు వేడుకలు.....

**మాజీ ఎంపిటిసి లక్ష్మీ వెంకన్న ఆధ్వర్యంలో చిరుమర్తి పుట్టినరోజు వేడుకలు.....**

**నకిరేకల్ మూసి రోడ్డు వికేఆర్ ఫంక్షన్ హాల్లో మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పుట్టినరోజు వేడుకలు..**

*ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 20*

సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్ష తెలియజేసిన చందుపట్ల గ్రామ మాజీ ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వె



వెంకన్న. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు ప్రభాకర్, సీనియర్ మాజీ ఎంపీటీసీ గోనే నరసింహారావు, సీనియర్ మాజీ ఎంపిటిసి రాచకొండ వెంకన్న, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వనం చంద్రరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మరియు టిఆర్ఎస్ నాయకులు మాచర్ల సుదర్శన్, మాజీ వార్డ్ మెంబర్ ఆలకుంట్ల శంకర్, ఆలకుంట్ల యాదగిరి, బి. సైదులు, గంగుల సతీష్ తదితరులు పాల్గొని గౌరవ మాజీ ఎమ్మెల్యే కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి జన్మదిన వేడుకలు

*చిట్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక కనకదుర్గ దేవాలయం సెంటర్లో మాజీ మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, ఆగు అశోక్, జిట్ట శేఖర్, రుద్రవరం యాదయ్య, కోలను సతీష్ తదితరులున్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పుట్టినరోజు వేడుకలు

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :*

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పుట్టినరోజు సందర్భంగా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం నార్కట్ పల్లిలోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిరుమర్తిని



శాలువాలతో ఘనంగా సత్కరించి, కేకు కట్ చేయించారు. పుష్పగుచం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేశారని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వలిగొండ రామచంద్రం, గ్రామశాఖ అధ్యక్షుడు పెరిక సైదులు, కార్యదర్శి వలిగొండ సురేష్, నాయకులు రూపని దుర్గయ్య, పెరిక సైదులు, మాజీ వార్డు సభ్యుడు హెచ్చు స్వామి, యువజన నాయకులు గంధం రవి, పెరిక రాజు, పొలిమేర నరేష్, పొలిమేర నవీన్, కట్టెల నవీన్, పవన్ పాల్గొన్నారు.

# ఫ్రీజర్ బాక్స్ ను అందజేసిన పులిగిల్ల శ్రీపతిరావు

*డిండి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*



చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిండి మండల కేంద్రంలో ఎవరు మరణించిన రూ.పదివేలు ఇస్తున్న విషయం తెలిసినదే. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో దానితోపాటు ఫ్రీజర్ బాక్స్ ఇవ్వాలని ఒక దృఢ సంకల్పంతో సభ్యులలో చర్చించగా ఇందులో ఉన్నటువంటి లిటిల్ మాస్టర్ స్కూల్ అధినేత పులిగిల్ల శ్రీపతి రావు ఆయన నానమ్మ జ్ఞాపకార్థం పులిగిల్ల లక్ష్మమ్మ పేరు మీద రూ. 60వేల విలువచేసే ఫ్రీజర్ బాక్స్ ను చేయూత ఫౌండేషన్ కు అందజేశారు. ఈసందర్భంగా డిండి గ్రామ ప్రజలందరూ కూడా ఈ యొక్క ఫ్రీజర్ బాక్స్ ను ఎలాంటి రుసుము లేకుండా వినియోగించుకునే ప్రయత్నం చేయాల్సిందిగా, మానవతా దృక్పథంతో తెలిపారు. డిండిలో పుట్టి, పెరిగిన వృత్తి వ్యాపార పరంగా స్థిరపడ్డ అటువంటి ఎంతోమంది సహకారంతో ఈ యొక్క చేయూత ఫౌండేషన్ కొనసాగుతుంది. ఇప్పటివరకు సుమారుగా 50 మందికి పైగా మరణించిన వారికి రూ.పదివేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఇప్పటినుండి రూ. పదివేల ఆర్థిక సహాయంతో పాటు ఫ్రీజర్ బాక్స్ ను కూడా ఉచితంగానే చేయూత ఫౌండేషన్ ద్వారా ఇవ్వాలని నిర్ణయించారు

# నేడు భూభారతి పై సమీక్ష సమావేశం

*డిండి, ఏప్రిల్ 20, ప్రభాతవా*

భూ భారతికొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించడానికి ఈనెల 21వ తేదీన సోమవారం రోజున మధ్యాహ్నము 12 గంటలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని తహశీల్దార్ అంబటి ఆంజనేయులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరుకానున్నారని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు మండలంలోని వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.






# జేఈఈ ఫలితాల్లో డిండి విద్యార్థి ప్రతిక

*డిండి, ఏప్రిల్ 20, ప్రభాతవా*



ఇటీవల వెలువడిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో డిండి మండల కేంద్రానికి చెందిన విద్యార్థి చక్కటి ప్రతిభను కనబరుచాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ప్రకారం డిండి గ్రామానికి చెందిన వంగాల ప్రభాకర్ రెడ్డి చిన్న కుమారుడు వంగాల ప్రణీత్ రెడ్డి. 99. 96!! మార్కులు సాధించాడు. ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆలిండియా 616 ర్యాంకు సాధించాడు. ఆల్ ఇండియా ర్యాంకు సాధించడం పట్ల కుటుంబ సభ్యులతో సహా గ్రామస్తులు పలువురు ప్రణీత్ రెడ్డికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ముక్కాముల శేఖర్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీరేశం

*కట్టంగూర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోనికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్ యాదవ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో



ఘనంగా నిర్వహించారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముక్కామల శేఖర్ తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అయా కార్యక్రమాల్లో మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, నకిరేకల్ మాజీ సర్పంచ్ పన్నాల రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపు శ్రీనివాస్ రెడ్డి, మాద లింగస్వామి, గట్టిగొర్ల సత్తయ్య, బొడ్డుపల్లి సైదులు, మేడి విజయ్ కుమార్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలు

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :*

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని శ్రీఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో చంద్రబాబు పేరిట అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రుద్రవరం యాదగిరి, జినుకల లింగస్వామి, కొంపల్లి అశోక్, మేడి లింగయ్య, లోడె సైదులు గౌడ్, బత్తుల వెంకటేష్ గౌడ్, గోపాల్ గౌడ్, అంతటి నరేష్ గౌడ్, ఆవుల రాము, చిన్నం శివ, యశ్వంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ. ప్రభాతవార్త. ఏప్రిల్ 20*

భూ భారతిపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా ఆదివారం ఆమె నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దోమలపల్లి రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల చట్టం 2025) పై అవగాహన కల్పించారు. ధరణిలో ఎలాంటి సవరణలు చేసేందుకు అవకాశం ఉండేది కాదని,భూ భారతి లో రికార్డులను అప్ డేట్ చేసే అవకాశం ఉందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదటే భూములు రిజిస్ట్రేషన్ చేసే అవకాశం భూ భారతిలో ఉందని తెలిపారు.





ధరణిలో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని ,మొఖా మీద ఉంటే పట్టా అమలవుతుందని,భూ భారతిలో భూములకు సంబంధించిన వివరాలన్నీ ఆన్లైన్లో నమోదు చేయబడతాయని, ఈ వివరాలన్నీ అన్ని శాఖలకు పంపించడం జరుగుతుందని ,ఎవరైనా ఈ వివరాలను చూసుకోవచ్చని, వీటిని సవరించే అధికారం ఆన్లైన్ లో ఉండదని, కేవలం సంబంధిత అధికారులకు మాత్రమే ఉంటుందని తెలిపారు .ఆధార్ లాగే భూములకు భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, రుణాలు కావాలంటే రైతు ఎలాంటి కాగితాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఆన్లైన్లో ఉన్న భూముల వివరాలు ఆధారంగా రైతుకు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ధరణిలో లేని అప్పీల్ అవకాశం భూ భారతి లో ఉందని ఆమె వెల్లడించారు. మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా జరుగుతాయని, మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో చేయడం జరుగుతుందని, ఒకవేళ 30 రోజుల్లో కాకపోతే, 31 వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. మ్యుటేషన్,రిజిస్ట్రేషన్లు తప్పుగా చేసినట్లయితే సంబంధిత అధికారిపై చర్య తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ధరణి ఉన్న సమయంలో రిజిస్ట్రేషన్లు సవరణలు చేసే అధికారం లేదని ,ఇప్పుడు జిల్లా స్థాయిలోనే సవరణలు చేసే అధికారం ఉందని ఆమె తెలిపారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని తీసివేసి ధరణి స్థానంలో కొత్త చట్టం తెస్తామని చెప్పడం జరిగిందని, వాగ్దానం మేరకు భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. రైతులకు ధరణిలో లేని ఎన్నో వెసులుబాటులన్నీ భూ భారతి చట్టంకల్పిస్తుందని, ఇందులో అప్పీల్ అవకాశం ఉందని ,గతంలో భూముల సమస్యల పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ రైతులు తిరిగే వారిని, ఇప్పుడు ఆ అవసరం లేదని తెలిపారు. భూ భారతి ద్వారా అసైన్ భూములు ,పిఓటి భూములు ,సాదా బైనమా వంటి అన్నింటికీ పరిష్కారం దొరుకుతుందని అన్నారు. తమ ప్రభుత్వం భూ భారతి వంటి ప్రతిష్టాత్మక చట్టంతో పాటు, 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని, సన్నబియ్యాన్ని ఇస్తున్నదని చెప్పారు. అంతేకాక బైపాస్ రోడ్డు, డబుల్ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి సంక్షేమ పథకాలన్నింటిని, వాగ్దానాలన్నింటిని సంవత్సరంలో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఆర్డిఓ అశోక్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, వైస్ చైర్మన్ వెంకన్న, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, గుమ్ముల మోహన్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

## ఈస్టర్ పండగ సందర్భంగా లూథరన్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన మాజీ కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 20*



నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లో లూథరన్ చర్చ్ పాస్టర్ ఎడ్ల రాజేశ్వరరావు పిలుపుమేరకు చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా శిరీష మోహన్ నాయక్ మాట్లాడుతూ మానవాళికి శాంతిసందేశం అందించేందుకు,సత్యం గొప్పతనాన్ని వివరించేందుకు యేసుక్రీస్తు తిరిగి జన్మించిన పర్వదినం ఈస్టర్ పండుగ అనీ తెలియజేస్తూ క్రైస్తవ మిత్రులందరికీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లూథరన్ చర్చ్ పాస్టర్ రాజారావు సంఘ సభ్యులు పిల్లి శ్రీనివాస్,జి. కోటేశ్వరరావు,ఎడికె ప్రసాద్ వినోద్ కుమార్ ,నాగార్జున గారు,దేగల శిరోమణి,కోరే ప్రేమ్,ప్రియాంక,సునీత,నవరత్నకుమారి మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త,ఏప్రిల్ 20:*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను హాలియా మున్సిపాలిటీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ముప్పా అరుణ్ కుమార్ కేకు కట్ చేసి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలు స్వీట్లు పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా ముప్పా అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. అదేవిధంగా పార్టీ సంస్థ గత నిర్మాణంలో భాగంగా హాలియా మున్సిపాలిటీ అధ్యక్షులుగా వేముల రామస్వామి, కార్యదర్శిగా ముజ్జ రవి లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉడ్తూరి నర్సింహారెడ్డి, బలరాం రెడ్డి, మంద తిరుపతయ్య, వెంకన్న, శ్రీను, రామాంజమ్మ, వెంకటయ్య, కుందూరు శ్రీనివాస్, సతీష్, ముత్యాలు, నరేష్, నల్లగంటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణిలో పరిష్కారం లేని భూ సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం

## . జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*ఏప్రిల్ 20 ప్రభాతవార్త: తిప్పర్తి*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి (భూమి హక్కుల చట్టం 2025 ) పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా ఆదివారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రం లోని రైతు వేదిక లో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధరణి సమయంలో భూముల సమస్యలు పరిష్కారం కాక మహిళ రైతులు, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం భూ భారతి ద్వారా కార్యాలయాల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ చట్టంపై రైతులందరూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఆర్ఓఆర్ అప్డేషన్ చేసే అవకాశం లేదని, భూ భారతిలో అప్డేట్ చేసే అవకాశం ఉందని, మొఖా మీద ఉన్న రైతు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సవరణ చేసే అవకాశం ఉందన్నారు .అలాగే సక్సెసన్ విషయంలో సైతం ధరణిలో ఆప్షన్ కు అవకాశం లేదని, భూభారతిలో చేసుకోవచ్చని చెప్పారు. సక్సేషన్,మ్యుటేషన్ కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసిల్దారు విచారణ చేసి మ్యుటేషన్ చేయాలని, లేకపోతే 31 వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వే విషయంలో గతంలో అసైన్మెంట్ భూములు వివాదాలు ఉంటే వాటికి ధరణిలో పరిష్కారం లేదని, భూ భారతిలో టైటిల్ ఫ్లో చార్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాని ద్వారా మళ్ళీ సవరణ చేసి అసలు హక్కుదారులకు పట్టా ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. భూ భారతి చట్టం ద్వారా 90!! రైతుల భూ సమస్యలను పరిష్కారం ఇక్కడే జరుగుతుందని, కేవలం 10 శాతం మాత్రం ఆర్డిఓ కలెక్టర్ స్థాయిలో ఉంటాయని చెప్పారు. మొఖా మీద ఉన్న వారి పేర్లను ఖాతాలో ఎక్కించడం జరుగుతుందని, అన్ సైన్డ్ ఖాతాలు ఉంటే గతంలో ఉన్న పట్టా పాస్ బుక్ ఆధారంగా చేయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఈ చట్టం లోని వికేంద్రీకరణ పరిపాలన వల్ల రైతులకు వారి భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎంతో వేసులు బాటు కలిగిందని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రభుత్వం అవగాహన కల్పించడం జరుగుతున్నదని, రైతులందరూ కొత్త చట్టం పట్ల అవగాహన కల్పించుకోవాలన్నారు. భూభారతి చట్టంతోపాటు, రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, ముఖ్యంగా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నదని, రుణమాఫీ, ఎస్సీ వర్గీకరణ ,కులగనన, సన్న బియ్యం పంపిణీ వంటి ప్రతిష్టాత్మక పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీలు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అశోక్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించగా, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, పాశం సంపత్ రెడ్డి, పాదూరి శ్రీనివాస్ రెడ్డి. పల్లె ఎల్లయ్య. ముత్తినేని శ్యాంసుందర్. గుండు శ్రీనివాస్ గౌడ్. అంబేద్కర్. కోన వెంకన్న. ఎస్ కే అలీ. బత్తిని మట్టయ్య. దొంతినేని నాగేశ్వరరావు. పల్లపు వెంకన్న. కమ్మంపాటి కృష్ణ. వంగూరు గిరి. కిరణ్. చింతకుంట్ల నాగరాజు. బత్తుల సోమరాజు. ప్రత్యేక అధికారి ఛాయాదేవి, తదితరులు హాజరయ్యారు.



## అగ్నిమాపక వారోత్సవాలు

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 20:*



అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఏప్రిల్ 14 నుంచి 20 వరకు హాలియా పరిధిలో గల వివిధ పాఠశాలలు, హాస్పిటల్స్, అపార్ట్మెంట్, పెట్రోల్ బంకలలో ఎలాంటి అగ్నిప్రమాదాలు జరిగిన ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆదివారం హాలియా మున్సిపాలిటీ లోని ప్రధాన వీధుల్లో ఉన్న షాపులలో అగ్ని ప్రమాదాలపై సిబ్బంది అవగాహన కల్పించారు. అదేవిధంగా పలు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అగ్నిమాపక సిబ్బందికి అల్వాగ్నిమాపక కేంద్ర అధికారి ఎస్ వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఎల్లయ్య, రమేష్, రామ్ రెడ్డి, గోవిందయ్య, నాగరాజు, రాము, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట పద్మశాలి సంఘం అధ్యక్షులుగా చిన్నం వెంకటరమణ ఎన్నిక

రాజాపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రాజపేట గ్రామంలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా చిన్న వెంకటరమణ గెలుపొందారు. ఆదివారం ఎన్నికల పోలింగ్ నిర్వహించగా భారీ మెజారిటీతో చిన్నం వెంకటరమణ ఎన్నిక నల్లేరుపై నడకలా సాగింది. ముగ్గురు అభ్యర్థులు చిన్నం వెంకటరమణ, బిర్రు లవన్, పెంట సత్యానారాయణ లు అధ్యక్ష పదవికి పోటీ చేస్తూ నామినేషన్ దాఖలు చేయగా రెండు రోజుల ప్రచారం అనంతరం ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికల అధికారి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్‌రెడ్డి ఎన్నికలు నిర్వహించారు. భోజన విరామానంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగింది. చిన్నం వెంకటరమణ కు 102 ఓట్లు రాగా సమీప అభ్యర్థి బిర్రు లవన్ కు 53 ఓట్లు వచ్చాయి. మూడవ అభ్యర్థి పెంట సత్యనారాయ ణకు 10 ఓట్లు పోలయ్యాయి. దీంతో చిన్నం వెంకట రమణ 49 ఓట్ల మెజారిటీతో గెలుపొం దారు. ఎన్నికల అధికారి బూరుగు మహేందర్‌రెడ్డి ప్రకటిస్తూ ధ్రువీకరణ పత్రం అందజేసి ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా





గెలుపొందిన వెంకట్ రమణ మాట్లాడుతూ పద్మశాలి కులస్తుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని, రాజపేట పట్టణంలోని పద్మశాలి కులస్తుల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తూ అండగా ఉంటానని, అర్హులైన పద్మశాలి కులస్తులకు అందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నీ మంజూరి అయ్యేలా పాటుపడతానని హామీ ఇస్తూ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అంతకుముందు జరిగిన ఎంపికలో డైరెక్టర్ లుగా ఆడెపు రాజు, చించు నారాయణ, పొట్టభత్తిని వెంకటేశం, స్వర్గం బాలకిషన్, బిర్రు బాలకిషన్, గొట్టిపాముల సాయి, పెంట రమేష్, బల్ల కృష్ణమూర్తి గర్దాసు శ్రీశైలం లు ఎన్నికయ్యారు. గ్రామపంచాయతీ ఎన్నికలను తలపించేలా రాజపేట పద్మశాలి పట్టణ సంఘం ఎన్నికలు తాత్కాలిక కమిటీ ఆధ్వర్యంలో జరిగాయి. రాజపేట పట్టణంలో 750 మంది ఓటర్లు ఉండగా 250 మంది పట్టణ అధ్యక్షుని ఎన్నికకు ఓటర్లు ఉండగా 165 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

రాజపేటలో 200 నివాస గృహాలు ఉండగా అన్ని కులాల కంటే పద్మశాలి కులస్తుల నివాస గృహాలు ఓట్లు ఎక్కువగా ఉంటాయి. గతంలో పలుమార్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు ఓటమి గెలుపులను నిర్ణయించారు. అంతేకాకుండా పలువురు పద్మశాలి కులస్తుల తరఫున ప్రజాప్రతినిధులుగా కుల బలంతో గెలిచిన వారు కూడా ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఐక్యంగా ఉండి ఎన్నికలు నిర్వహించుకుందామని కన్న పద్మశాలీ కళలు ఆదివారం నెరవే రాయి. అధ్యక్షునిగా ఎన్నికైన చిన్నం వెంకటరమణ ను రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, పలు పార్టీల వారు కుల సంఘాల వారు ప్రత్యేకంగా అభినందించారు. చిన్నం వెంకట రమణ అధ్యక్షునిగా ఎన్నిక కావడంతో పద్మశాలి కులస్తులు స్వీట్లు పంపిణీ చేసారు.

## సన్న బియ్యం పేదలకు వరం



మునగాల ఏప్రిల్ 20 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పేదలకు వరమని మండల పార్టీ ఉపాధ్యక్షుడు కాలే సామేలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ సన్నబియ్యని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం దేశంలోనే ప్రతిష్టాత్మకంగా ఉందన్నారు.మండల పరిధిలోని కృష్ణ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిట్టగనుపుల రమేష్ తన రేషన్‌కార్డు తో 24 కిలోల సన్నబియ్యం వచ్చాయన్నారు.తనకు వచ్చిన సన్న బియ్యంతో ఊరందిరినీ పిలిచి సహపంక్తి భోజనం పెట్టారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బేతం రామిరెడ్డి, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉప్పుల యుగేందర్ రెడ్డి, ఏనుగుల నాగేశ్వరరావు, సారెడ్డి అంజిరెడ్డి, లింగయ్య, రామచంద్రు, దస్తగిరి, పాషా, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అంబేద్కర్ చిత్రపటాల పంపిణీ



మునగాల ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మండలపరిధిలోని కలకోవగ్రామంలో అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం గ్రామంలో అంబేద్కర్ చిత్రపటాలు పంపిణీ ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. కలకోవ గ్రామానికి చెందిన ఎస్సై గోపరాజు చేతి మీదిగా ప్రతి ఒక్కరికి అంబేద్కర్ చిత్రపటాలను పంపిణీ చేశారు ప్రతిఒక్కరు గ్రామంలో చైతన్యవంతమై ఉన్నత చదువులు చదివిఉద్యోగాలు సాధించాలని కోరారు.లక్ష్యంతో చదువుకోవాలని,యువత ఇంటర్మీడియట్,డిగ్రీ, మధ్యలోనే చదువులను ముగించడం వలన యువత పెడదారి పట్టే అవకాశం ఉందన్నారు.ప్రతి ఒక్కరు చదువుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి అన్నారు . ప్రతి ఒక్కరుఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలను సంపాదించాలని ఆయన కోరారు, ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిర్ర.శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ పాతకోట్ల బాలయ్య,బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి ఏసుబాబు,స్వేరో మండల అధ్యక్షులు గద్దల మోహన్ కుమార్, కుడుముల వెంకటేశ్వర్లు,పాతకోట్ల లింగయ్య,మునగలేటి తిరపయ్య, కుడుముల బిక్షం,మునగలేటి శ్రావణ్, కుడుముల రాంబాబు,మునగలేటి విగ్నేష్,మునగలేటి వెంకటేష్, కుంబజడ వీరస్వామి, బచ్చలకూరి సత్యం, పాతకోట్ల సురేష్, మునలేటి వీరయ్య, గద్దల నాగయ్య, బచ్చలకూరి రాజేష్, ఉప్పరి వంశీ, గద్దల ఋషి, ఉప్పరి భరత్, పాల్గొన్నారు.

## చిన్నారి జ్ఞాపకార్థం అన్నదానం

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త

అల్లారుముద్దుగా పెంచుకున్న చిన్నపాప రోడ్డు ప్రమాదంలో చనిపోగా ఆమె జ్ఞాపకార్థం తల్లిదండ్రులు తమ్మిడి రాహుల్, స్వప్న దంపతులు ఆదివారం హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో రోగులకు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహించారు. తను, తన భార్య సౌదీ అరేబియాలో పని చేస్తామని, మూడు సంవత్సరాల క్రి తం ఫిబ్రవరి 12న వారి కుమార్తె వర్ష అనుప్రియ సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించినట్లు వారు బాధాతప్త హృదయంతో తెలిపారు. ఏసుక్రీస్తు పునరుద్దాన పండుగ ఈస్టర్ రోజు పాపను గుర్తు తెచ్చుకుంటూ నిరుపేద రోగులకు అన్నదానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి బంధువులు తుమ్మకొమ్ము లలితమ్మ,దాసరి కవిత,తుమ్మకొమ్ము రోజమ్మ,స్వర్ణ శేఖర్,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



మఠంపల్లి. ఏప్రిల్ 20 ప్రభాతవార్త.

మండలంలోని వరదాపురంలో టిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ నందిపాటి సోమయ్య తల్లి శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ తమ వంతుగా వారి కుటుంబానికి ఆదివారం 5000 రూపాయల విరాళం కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పసుపులేటి నరసింహారావు బచ్చలకూరి నాగ శేఖర్ తోట బిక్షం ముల్ల గోపాలకృష్ణ చిన్న పొంగు పుల్లయ్య రేపూరి వీరస్వామి తెల్లబాటి నరేష్ అభిమల్ల నాగరాజు మెరిగ పాల్గొన్నారు

## 27న రజతోత్సవ సభ విజయవంతం చేయాలి



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఈనెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను కార్మికులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆ ర్ఎస్‌టియు కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బిఆర్ఎస్‌టియు అనుబంధ హమాలీ కార్మికుల సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనతోపాటు తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన ఉద్యమ పార్టీ 25 వసంతాల సంబరాల సభకుపెద్ద ఎత్తున కార్మికులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు మునంగి శ్రీను,విజయభాస్కర్, బాలకృష్ణ, నాగరాజు,వెంకన్న,రామయ్య,ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధికి చంద్రబాబు సేవలు అవసరం

### ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



గరిడేపల్లి,ఏప్రిల్ 20, ప్రభాతవార్త :

బావి తరాలకు భారతదేశానికి చంద్రబాబు నాయుడు సేవలు ఎంతో అవసరమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కీసరి నాగయ్య ముదిరాజ్,అన్నారు.ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలో ఎన్.టి.ఆర్ విగ్రహం వద్ద ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ అభిమానుల మధ్య ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను సమాన దృష్టితో చూస్తూ ఎప్పుడు విద్య,ఉద్యోగం, వైద్యం,ఆర్థిక,రాజకీయ రంగాలలో యువత ముందుండాలని తపించే నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు.చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పార్వతి పరమేశ్వర స్వామి ఆశీస్సులతో తెలంగాణ ప్రాంతంలో కూడా తన సేవలు విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు.ఆయన హయంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు.తెలంగాణలో కూడా టిడిపి పార్టీ పునర్నిర్మాణం చేపట్టి పునర్ వైభవం తీసుకురావడానికి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో గరిడేపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాతకోటి లింగారెడ్డి, గరిడేపల్లి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ రవి, నాయక్,పాన్ నాయక్,అనంతు తిరపయ్య, రాజమ్మ,వెంకటమ్మ, రాములమ్మ,నరసయ్య,సైదులు,శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ పర్వదిన వేడుకలు

కొండమల్లేపల్లి,20ఏప్రిల్,ప్రభాతవార్త:

షిలోహు ప్రార్థన మందిరం,హోరేబు పెంతెకోస్తు ప్రార్థన మందిరాలలో ఆదివారం ఘనంగా ఈస్టర్ పర్వదిన వేడుకలను నిర్వహించారు. షిలోహు ప్రార్థనమందిరం పాస్టర్ దేవకుమార్,హోరేబు పెంతెకోస్తు ప్రార్థన మందిరం పాస్టర్ సునీల్ కుమార్‌లు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ మానవాళి సంక్షేమం కోసం క్రీస్తు పునరుద్ధరణ పొందిన పవిత్రమైన రోజు ఈస్టర్ అని పేర్కొన్నారు.క్రైస్తవ సోదర,సోదరీమణులందరూ చర్చిలలో పవిత్రంగా ప్రార్థనలు చేశారు.

## కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్

వేములపల్లి, ఏప్రిల్ 19(ప్రభాత వార్త:



వేములపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ గారిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ల పై అనుచిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ అంజని కుమార్ ల దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్ లు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో ముద్దాయిగా ఉన్న నాయకులను కాపాడు కోసం కాంగ్రెస్ నాయకులను ఈ డి ఆఫీసుల ముందు ధర్నా చేయడం సిగ్గుమాలిన చర్య అని, ఎటువంటి అవినీతికి తావు లేకుండా గత 11 సంవత్సరాలుగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ గారి ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారిపై అడ్డగోలుగా నిందించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని, కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ అంజన్ కుమార్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు అయినా ఆరు గ్యారెంటీలు అమలు చేయు చాతకాక డైవర్షన్ రాజకీయాలకు తెరలేపింది. దేశ ప్రధానిపై అనుచిత వాక్యాలు చేయడం ప్రధానమంత్రి పదవిని అవమానించడం అని, విద్వేషాలు రెచ్చగొట్టడం, చట్టాలను ధిక్కరించడం వంటి చర్యలకు పాల్పడిన అద్దంకి దయాకర్ అంజన్ కుమార్ లపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ కార్యదర్శి పెదమాం ప్రసాద్, దళిత మోర్చా జిల్లా నాయకులు సోమయ్య, యువ మోర్చా నాయకులు మల్లికాంటి రమేష్ నిమ్మనాగోటి మహేష్, ఇరుగుదిండ్ల నరేష్, బిజెపి నాయకులు కందాటి రమేష్ రెడ్డి మజ్జిగపు రామ్ రెడ్డి, పెదమాం వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, సతీష్, దుర్గ, ప్రదీప్, లింగరాజులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కోటి విరాళం

నాగారం ఏప్రిల్ 20 ప్రభాతవార్త.



మండల పరిధిలోని ఈటూరు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతా రెడ్డి రాజగోపాల్ రెడ్డి కోటి రూపాయల విరాళాలనే ప్రకటించారు. ఆదివారం ఈటూరు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత 25 సంవత్సరాలుగా పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. చిన్నారులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం డా. బండి సాయన్న మాట్లాడుతూ ఈటూరు పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రతి పిల్లవాడు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే విధంగా వసతుల కల్పనకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అభివృద్ధి చెంది స్థిరపడిన పూర్వ విద్యార్థుల సహకారంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకునే అవకాశం ఈ విధంగా లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. పాఠశాలలో పదవ తరగతిలో ఫస్ట్ క్లాస్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుండు కిష్టయ్య ఎంఈఓ వాసం ప్రభాకర్ కే ఉప్పలయ్య కే బ్రహ్మాచారి జి సోమిరెడ్డి వంగూరి దామోదర్ కన్నెబోయిన రాము యాదవ్ పేరాల యాదగిరి కే ఎల్లా చారి ఎం శ్రావణ్ కుమార్ పి గోపి వంగూరి పూలమ్మ పేరాల పూలమ్మ పేరాల సోమయ్య దీటి గణేష్ పొన్నాల రామచంద్రయ్య బొట్టు సురేష్ బండి సతీష్ రాంపల్లి గిరి తదితరులు పాల్గొన్నారు.

## 26 వరకు టీమ్స్ పేర్లు నమోదు చేసుకోవాలి

### -పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి

మిర్యాలగూడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త




అర్యంత్‌జీ పిఎల్ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 26లోగా తమ టీమ్ పేర్లు నమోదు చేసుకోవాలనినిర్వాహకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి కోరారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోటోర్నమెంట్ ప్రచారపత్రాలను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్) చేతులమీదుగా ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్‌విఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలలో ఆసక్తి ఉన్న క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలనిమిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, అడోత్ అశోక్, గడగోజు అశోక్‌చారిలు పిలుపునిచ్చారు.

## డా బిఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి

మాడుగుల పల్లి, ఏప్రిల్ 20 ప్రభాత వార్త



మండల పరిధిలోని, ఇసుక బావిగూడెం గ్రామంలో,భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలనే గ్రామస్థుల, దళిత సంఘాల కోరిక మేరకు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కొరకు భూమి పూజ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట మాజీ పిఏసిఎస్ చైర్మన్ జెరిపోతుల రాములు గౌడ్, దళిత సంఘాల నాయకులు,సామ వెంకన్న, మేడి మలకి, మేడి సుందర్,మేడ్ రవి వల్లభ్దాస్ చంద్రశేఖర్, పోతురాజు,శ్రీనివాస్ గోలి హారను,ప్రభాకర్, ఎలిజల యాదయ్య,పోతురాజు, సురేష్ రాజేష్ చిన, సురేష్,రాము ప్రభాకర్, పుల్లెంల రవి, తదితరులున్నారు.

## అంగన్వాడి ఆధ్వర్యంలో బాలన్తులకు శ్రీమంతాలు

తిరుమలగిరి ఏప్రిల్ 20 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీ గడిలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మల్లెల వందన హాజరైె ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. రక్తహీనత రాకుండా ఆకుకూరలు పప్పు దినుసుల గురించి వివరించారు. అంగన్వాడి సెంటర్లో ఇచ్చే పౌష్టికాహారం లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అన్నప్రాసన ,సీమంతాలు, అక్షరాభ్యాసం కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య గారు ,సూపర్వైజర్స్ కందుకూరి మంగమ్మ, ఎండి కైరున్నిసా, కె ప్రమీల, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడీ హెల్పర్స్, ఆశాలు గర్భవతులు ,బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.




## ఎక్సైజ్ అధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ భారీగా నల్లబెల్లం, పట్టిక పట్టివేత

### -వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్

మిర్యాలగూడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్‌చౌక్ సమీపంలో భారీగా నల్లబెల్లం, పట్టికను పట్టుకున్న ఎక్సైజ్ ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి రోజు వారీ గస్తీలో భాగంగా తనిఖీ చేస్తుండగాబైసాని సత్యనారాయణ ద్విచక్రవాహనంపై రెండు బస్తాలలో బెల్లం, పట్టిక తీసుకెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. దీంతో అతనిని విచారించగా తన గోదాం నుండి తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. గోదాములో తనిఖీ చేయగా800 కిలోల బెల్లం, 1400 కిలోల పట్టిక ఉన్నట్లు గుర్తించి వాటితో పాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకొనిసదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ ఎస్‌కె.ఫర్విన్, సిబ్బంది ఎస్‌కె.లతీఫ్,అనిల్‌కుమార్, బందారు నరేష్, కరుణాకర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభువరం, సుభాష్, వాణి, పి.రమణలున్నారు.

## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్‌కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం పేదలకు పండ్లు పంపిణి తదితర సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్ప రాజనీతిజ్ఞుడుగా, మేధావిగా, పరిపాలన దక్షుడిగా ముందు చూపు ఉన్న నాయకుడని,ఐటి, సాంకేతికతకు పెద్దపీట వేసి దేశ రాజకీయాలలో సంపాదన సృష్టించి అభివృద్ధికి బాటలు వేసిన నాయకుడన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నసీరోద్దీన్‌బాబా, రాష్ట్ర వాణిజ్యసెల్ నాయకుడు అనంత రాములు, రాష్ట్ర దళితవిభాగం నాయకుడు నూకపంగ కాశయ్య, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మచ్చ సైదులు, చవల వెంకటేశ్వర్లు, నాగేందర్,ప్రభాకర్, శంకర్‌రావు, వెంకట్‌రెడ్డి, లింగానాయక్, రమేష్‌నాయక్, నవీన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సైదులుగౌడ్ అధ్వర్యంలో...తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలనుఆదివారం స్థానిక అర్టీవో చౌరస్తా వద్ద టిడిపి రాష్ట్ర నాయకులు పోగుల సైదులుగౌడ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయన వెంట గుంజ బక్కశ్రీను, వేముల రాజు, గుంజ రామకృష్ణ, వేముల ఏడుకొండలు, దేశగాని శ్రీను,తమ్మిశెట్టి నవీన్, గుండె దుర్గారావు, వేముల బాబులున్నారు.

## దేశాభివృద్ధికి చంద్రబాబు సేవలు అవసరం



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*

:భావితరాలతో పాటు భారతదేశానికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సేవలు ఎంతో అవసరమని తెలుగు దే శం పార్టీ హుజూర్ నగర్ నియోజక వ ర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. ఆదివారం ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా హుజూర్ నగర్ పట్టణం లోని శాంతి స్తూపం సెంటర్లో ఘనంగా అయన జన్మదిన వేడుకలు నిర్వహిం చారు. కేక్ కట్ చేసి స్థానికులకు, కార్యకర్తలకు పండ్లు అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను సమాన దృష్టితో చూస్తూ ఈ రెండు రాష్ట్రాలు విద్య, వైద్య, ఉపాధి ఆర్థి క ,రాజకీయ రంగాలలో ముందుకు వెళ్లాలని తపించే నాయకుడు చంద్ర బాబు నాయుడు అన్నారు. చంద్రబా బు నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాల తో వర్ధిల్లాలని, ఏడు కొండల వెంకటే శ్వర స్వామి ఆశీస్సుల తో తెలంగాణ ప్రాంతం లో కూడా తన సేవలు విస్తృ తం చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక నాయ కులు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ పా ర్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వ ర్లు గౌడ్, టిడిపి పార్టీ నాయకులు చల్లా వంశీ , బానోతు నాగేశ్వరా వు నాయక్, మేకల పెద్ద వెంకటేశ్వర్లు, పోలగాని సురేష్ గౌడ్ గుండెబోయిన వెంకన్న యాదవ్, గుడెపు రాములు, సామ్రాజ్యం, వెంకన్న నాయక్, సోమ్లు నాయక్, దస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య పరీక్షలు



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ వాసవి వాసవి వనిత క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యంలో సాయి రక్ష హాస్పిటల్ లో ఉచిత కంటి వైద్య పరీక్షలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సేవల కోసం వచ్చిన వారికి కీర్తిశేషులు వజ్ర లింగమ్మ జ్ఞాపకార్థం భర్త సూరయ్య 500 మంది కి మజ్జిగ పంపిణీ చేయగా సుమారు 200 మంది కి ఈ వైద్య శిబిరంలో ఉచి తంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట కంటి వైద్యుల బృందం డాక్టర్ చారి, డాక్టర్ స్వాతి, డాక్టర్ జాన్ మొహమ్మ ద్, ఆసుపత్రి మేనేజ్మెంట్ కృష్ణ, కిషోర్, సాయి రక్ష హాస్పిటల్ సిబ్బంది తో పా టు వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాల పా టి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షులు పోలిశెట్టి ఝా న్సీ రాణి, ప్రధాన కార్యదర్శి తిప్పిరిశెట్టి ప్రవళిక హరీష్, కోశాధికారి కొండలీల, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, బూరుగు శ్రీనివాసరావు, సతీష్, చిరంజీవి, నాని, వజ్రపు సూరయ్య, రఘు, నరసింహారావు, వీరవల్లి కిరణ్, స్వామి గోపి తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో ఆదివారం సందర్భంగా శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, సూర్య నమస్కారములు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, విశేష అర్చనలు, పూజ లు వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, శివవిష్ణు వర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, సుదర్శ నం ప్రసాదాచార్యులు, మోహా న కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గోశాలకు గడ్డి విరాళం



*నేరేడుచర్ల ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ఆదివారం నేరేడుచర్ల మండలం దీర్శించర్ల గ్రామ ము నుండి రెండు ట్రాక్టర్ల గడ్డిని కోదాడ శ్రీ హరి హర సుతుడు అయ్యప్ప స్వామి టెంపుల్ లో గల గోశాల కు విరాళంగా అందజేశారు, ఈ కార్యక్రమంలో దాతలు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు గురుస్వాములు చిన్నపల్లి శ్రీను, బుడిగబోయిన రామకృష్ణ , కొత్తూరు వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ సైదులు, బండి సతీష్ కుమార్ ప్రార్ధన పోయిన నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయండి



*నేరేడుచర్ల ఏప్రిల్ 20 ప్రభాత వార్త*

ప్రపంచ కార్మిక దినోత్స వం మే డే ఉత్స వాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర నాయకులు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు, ఆదివారం నేరేడుచర్లలో సిపిఐ ముఖ్య నేతల సమావేశం లో ఆయన మాట్లాడుతూ 18 గంటల పని విధానంతో తో విసిగి వేసారిన కార్మికులు ఐక్యమై, అమెరికాలోని చికాగో నగరంలో మొట్ట మొదటిసారిగా సమ్మె బాట పెట్టి యాజమాన్యాల మెడలు ఉంచి ఎనిమిది గంటల పని విధానం సాధించిన మహోన్నతమైన రోజు అయినా మేడే పర్వదినాన్ని నేరేడుచర్ల పట్టణంలో , పరిసర గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు ప్రపంచ వ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు అనేక చీలికలు అయ్యాయని, అందువల్ల చెమటోడ్చే శ్రమజీవులు ఐక్యంగా నిలిచి కార్మికుల హక్కులను కాపాడుకోవాల్సి న తరుణం ఆసన్నమైందని ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కేంద్ర ప్రభుత్వం విభజించడం వల కార్మికులు సమ్మె చేసే హక్కు కోల్పోతున్నారని కనీసం యాజమాన్యంతోచర్చలు జరిపే పరిస్థితి కూడా లేదని. ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించగా మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి మ్మ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమర్రాజువెంకట్, వీరబాబు నాగేంద్రబాబు పాల్గొన్నారు

## ఘనంగా ఈస్టర్ పండగ



*నేరేడుచర్ల ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలందిర్శించర్లలోని ఉప్పుల లేవి సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఈస్టర్ పండుగను అత్యంత ఘనంగా జరుపుకున్నారు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, పాస్టర్ పి శ్యామ్ డేవిడ్ ఈస్టర్ సందేశాన్ని ఇచ్చారు, ఈస్టర్ ఆరాధనలో మాజీ జడ్పిటిసి రాపోలు నరసయ్య సంఘ కార్యదర్శి పాతకోటి రమేష్, సంఘఉపాధ్యక్షుడు పాతకోటి సోమయ్య, మాతంగి రవి, వైఎస్ లేవీ పి.సుధాకర్, కె. వెంకన్న, కె. నాగయ్య, పిట్ట వెంకన్న, నన్నెపంగా శ్రీను, పాతకోటి సంజీవ్, కె. నాగరాజు, నన్నెపంగా పాపయ్య, ఆర్. వెంకటేష్, ఆర్వంశీ, పి. సామెలు సంఘ కమిటి సభ్యులు పాల్గొన్నారు




## ఘనంగా చంద్రబాబు జన్మదిన సంబరాలు



*నేరేడ చర్ల ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ అధినేతఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75 వ జన్మదిన సంబరాలను ఆదివారం నేరేడుచర్లలో తెలుగుదేశంపార్టీనాయకులు ,కార్యకర్తలు అభిమానులు ఘనంగా జరుపుకున్నారు, బాణాసంచా కాల్చి , కేక్ కట్ చేసి పండ్లు మజ్జిగ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా టిడిపి మండల, పట్టణ అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య , పొనుగోటి జంగారావులు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ కీర్తిని దేశ విదేశాల్లో ప్రజలు కొనియాడే విధంగా చేయడమే గాక బారతదేశంలో ప్రధాన భూమిక పోషించే విధంగా చేసి , వృద్ధాప్యాన్ని మరిపించి యవ్వన వయస్కుడు గా గుర్తుకు చేస్తున్న నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకను జరుపుకోవడ ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలొ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్, ఇనుపాల పిచ్చి రెడ్డి గొట్టె వెంకన్న చందమళ్ళ వెంకన్న నిమ్మగడ్డ సుబ్బారావు కర్నె నాగిరెడ్డి ఎనగంటి పుల్లయ్య కోవి సుబ్బారావు వెంకటేశ్వరావు పొన్నగంటి నర్సిహ్మారావు సామ సైదులు యడవెల్లి వెంకటకృష్ణ దశరథ పగిడి జానకి రామ్ కాలం నరేందర్ పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



*నేరేడుచర్ల ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

ఈ నెల 27న వరంగల్ లో బి ఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రికేసీఆర్ సారథ్యంలోజరగబోయేరజతోత్స వ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు కోరారు, ఆదివారం దిర్శించర్ల గ్రామంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ రజతోత్స వ సభకు ఇంటికొకరు కదలి రావాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మిడతపల్లి శ్రీను, మాజీ అధ్యక్షులు పత్తేపురం వెంకటేశ్వర్లు, నన్నేపంగ సైదులు, కార్మిక అధ్యక్షులు కనకరాజుల రాంబాబు, సోషల్ మీడియా కత్తి అనిల్, గ్రామ మత్స్యశాఖ చైర్మన్ పంగ నాగరాజు, మాజీ ఎంపిటీసీ జానయ్య, అంజమ్మ, వాసికర్ల రామయ్య, కురుకుంట్లవసంత రెడ్డి, కోటిరెడ్డి, వెంకన్న, పంగ గుర్వయ్య, పార్థనబోయిన నాగరాజు చిన్న లచయ్య, సైదులు, నవీన్, రాజు, వీరయ్య, శ్రీనివాస్ ,విజయ్, రాములు, మణికంఠ, వెంకటేశ్వర్లు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి మ్మ చెంచులక్ష్మి మ్మ సమేత శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ మ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ హయాంలో జోరుగా అక్రమ ఇసుక రవాణా





### ... అక్రమ ఇసుక రవాణా

### అడ్డుకునేందుకు కాంగ్రెస్ నిరంతర నిఘా

*రాజాపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో అక్రమ ఇసుక మాఫియా చెలరేగిపోయిందని, కాంగ్రెస్ పాలనలో అడ్డుకట్ట వేసేందుకు కార్యకర్తలు నిరంతరంగా నిఘా చేయడంతో జీర్ణించుకోలేక పనికిరాని ఆరోపణలు చేస్తున్నారని రేణిగుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు తెలిపారు. ఆదివారంఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణికుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, వాటిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు ఇసుక అక్రమ రవాణా సమస్యను పదేపదే లేవనెత్తి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని వివిధ పార్టీల ప్రతిపక్ష నాయకులు గత పది సంవత్సరాలకు పైగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తుండటంతో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు రాత్రి వేళలో కాపలా కాస్తూ ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటున్నారన్నారు. దీంతో వారు ఎక్కడ దొరికిపోతారన్న భయంతో పార్టీకి సంబంధించిన నాయకులు ఆందోళన చెంది ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ నాయకులపై బురద చల్లే



ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంటి బోరుబావిలు నీటి ఎద్దడితో రైతుల పంటలు ఎండిపోయి నష్టపోయే పరిస్థితి వస్తుందని, గ్రామస్తులందరూ ముక్తకంఠంతో ఏకతాటిపై ఇసుక అక్రమ రవాణా చేసే వారిని పోలీస్ వారికి, రెవిన్యూ సిబ్బందికి పట్టించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ప్రతి ఒక్కరూ పని చేయవలసిందిగా కోరారు ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వెంటనే స్పందించిన బీర్ల ఐలయ్య ఏసిపి కి, సిఐ కి రాజాపేట ఎస్సై లకు, తహసిల్దార్ కి వెంటనే చర్యలు తీసుకొని అక్రమ రవాణా చేసే వారి ట్రాక్టర్లను సీజ్ చేయవలసిందిగా ఆదేశించారన్నారు. ప్రభుత్వ పనులకు, గ్రామాలలో నిజంగా గృహ అవసరాలు, సొంత అవసరాలకు కావలసిన ఇసుక పర్మిషన్ గ్రామ సెక్రెటరీ ద్వారా ఎమ్మార్వో ద్వారా పర్మిషన్ తీసుకొన్న వారికీ మాత్రమే ఇసుక రవాణా చేయవలసిందిగా అధికారులను ఆదేశించారని తెలిపారు. కొందరు ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వ అధికారిక, అనధికారిక కార్యక్రమాలలో పదేపదే ఈ సమస్య లేవనెత్తుతూ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే చర్యలు చేపట్టినప్పటికీ ఇలా చేయడం రాజకీయ దురుద్దేశంతో మాత్రమే నన్నారు. ఇలా చేయడం వారి స్థాయికి తగదని నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే అక్రమ రవాణా చేస్తున్న వారిని పోలీస్ వారికి పట్టించి చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఈ సందర్భంగా నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేణికంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్, పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు కోరే వీరయ్య, కరాటే బాలు, మాజీ ఎంపిటిసి రాంగ్గళ్ళ కృష్ణ, బుడిగే నరసయ్య, నాగపురి భాస్కర్ , రంగ రాములు, కొక్కొండ సిద్ధులు, పోసుగొండ రాములు, రావుల హరిబాబు, బుడిగే కిష్టయ్య, బొద్దుల ఆదినారాయణ, కర్రీ కొమురయ్య, బండి సిద్ధులు,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



*తుర్కపల్లి ,ఏప్రిల్ 20 ప్రభాత వార్త*

భ్రారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం జోక్లా తండా, రుస్తాపురం, పెద్ద తండా, బాబుల నాయక్ తండా గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలను పట్టుకుని వీధులన్నీ తిరుగుతూ రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం ,సుదర్శన్ గౌడ్ ,జిల్లా నాయకులు పొంగల బాలకృష్ణ, మాలోతు ధర్మానాయక్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు రఘు, యూత్ అధ్యక్షుడు రమేష్ ,నాయకులు, ధరావత్ సురేష్, వెంకటేష్, గజ్జి వెంకటేష్ ,ధరావత్ రాములు, రామ్ సింగ్, నిఖిల్ గౌడ్, బానోతు వినోద్ నాయక్, శ్రీరామ్ మూర్తి, వంగరి ప్రసాద్ ,వెంకటేష్ పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల మత్తులో చిత్తవుతున్న యువత

*మోటకొండూర్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గ్రామాల్లో యువత మాదక ద్రవ్యాల మత్తులో చిత్తవుతుందని చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామల భానుచందర్ రెడ్డి, ఉదయ్ చందర్ రెడ్డిలు అన్నారు మండల కేంద్రంలో ఆదివారం ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోటకొండూర్ ప్రీమియం లీగ్ 20025 క్రికెట్ టోర్నమెంట్ను ను ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి, క్రీడల ఆర్గనైజర్ చామల సురేష్ రెడ్డి లతో కలిసి వారు ప్రారంభించారు ఈ సందర్భంగా భానుచందర్



రెడ్డి మాట్లాడుతూ యువత డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్స్ పాల్పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉద్దేశ్యంతో శారీరకంగా మానసికంగా ఉండేందుకు క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20 నుంచి 27 తేదీ వరకు ఆటలు కొనసాగుతాయని 22 టీములు ఈ ప్రీమియం లీగ్ పాల్గొంటున్నాయని తెలిపారు. స్నేహపూరితమైన వాతావరణంలో ఆటలు ఆడుకోవాలని అన్నారు. గెలుపు ఓటమిలో సహజమని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ముందు ముందు చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కర్రె ప్రవీణ్, గోగికార్ సంపత్, బచ్చ ప్రదీప్,షీలా మహేష్, బీమార్జున్, బాల్డా మనోజ్, బొజ్జ అవినాశ్, క్రీడాకారుల తదితరులు పాల్గొన్నారు.

## మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



*రాజపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ 4వ, మహాసభల పోస్టర్ ను రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి జెల్ల బాహూపేట వెంకటయ్య, సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం లు ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మే 20న, నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరారు. కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కార్మికులకు పెన్షన్లు గుర్తింపు కార్డులు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు నాలుగు లేబర్ కోడ్స్ గా మార్పు చేయడాని రద్దు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షల మంది నిర్మాణ కార్మికులైన తాపీ ఇటుక రాయి కంకర సెంట్రింగ్ రాడ్ బెండింగ్ ప్లంబర్ ఎలక్ట్రిషన్ వడ్రంగి కాంక్రీట్ మిక్సింగ్ పెయింటర్స్ మార్బుల్ రంగాలలో పనిచేసే కార్మికులందరికీ సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదు చేసి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 21, 22 తేదీలలో శంషాబాద్ లో జరుగు మహాసభలకు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, నీల నరసింహులు, కర్రె బాలరాజు, దేవి మల్లేశం, నీల జాంగిర్ పాల్గొన్నారు.

## జల కడవలతో ప్రత్యేక పూజలు

### బీరప్ప కామరాతి, చౌడలమ్మ కళ్యాణ మహోత్సవం

*రాజాపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



చల్లూరు గ్రామంలో ఆదివారం గొల్ల కురుమ సంఘం కులస్థుల ఆద్వ ర్యంలో జల కడవలతో పూ జలు జరిగాయి. సోమవా రం జరుగబోయే బీరప్ప, కామరతి చౌడలమ్మ కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వారు ,అమ్మవార్లకు ఒగ్గు పూజారుల ఆద్వర్యంలో కుల పెద్దలు, కులస్తు లందరూ గ్రామ పెద్దలు కలిసి అంగ రంగ వైభవంగా డోలు వాయిద్యాలతో జల కడవలతో వెళ్లి పాలు నెయ్యి పోసి పూజలు చేశారు.


## అనుమానాస్పద స్థితిలో గేదలు మృతి

*రాజాపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

సోమరం గ్రామంలో రెండు పాడి గేదెలు అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. రోజువారి లాగానే పొలంలో పాడి గేదెలను కట్టేయగా రోజువారి లాగే రైతు ఇంటికి వెళ్లి మధ్యాహ్న సమయంలో వచ్చేసరికి రెండు గేదెలు చనిపోయి కనిపించేసరికి రైతు జంగదాసు ఆవేదన చెందారు. తమ కుటుంబ జీవనాధారమైన గేదెలు చనిపోవడంతో ఎలా చనిపోయాయో అర్థం కాని స్థితిలో రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు న్యాయం చేసి ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఈదురు గాలులకు ఎగిరిపోయిన ఇంటి పైకప్పు రేకులు

*రాజపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రానికి చెందిన చర్మలపల్లి నాగరాజు, రేగు ఉపేందర్ లకు సంబంధించిన ఇంటి పైకప్పు రేకులు శనివారం రాత్రి వీచిన ఈదురుగాలుల వర్షానికి ఎగిరిపోయాయి. ముందే గమనించిన కుటుంబ సభ్యులు బయటకు పరుగులు తీశారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. ఇంటి పై కప్పు రేకులతో పాటు పశువుల కొట్టం రేకులు కూడా ఎగిరి దూరంగా పడిపోయాయి. గోడలు కూలిపోయాయి. సుమారు 5 లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిలిందని ప్రభుత్వము ఆదుకోవాలని కోరుతూ బాధిత కుటుంబాలు తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

## డైవర్ కు పరమేష్ సాయం

*రాజాపేట ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

బేగంపేట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కాసుల బాలస్వామి అనారోగ్యంతో ఆస్పత్రిలో ఉండడంతో ఈ విషయం తెలుసుకున్న జెల్ల పరమేష్ గౌడ్ 10,000 రూపాయఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు . ఈ కార్యక్రమంలో జెల్ల పరమేష్ యువ సేన సభ్యులు జెల్లా కరుణాకర్ , కొత్తపల్లి ప్రసాద్ , ప్యాట నగేష్ ,ఓరు గంటి నాగరాజు భోగ కమలాకర్, పవన్ , సందీప్ ,రాజు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో చలివేంద్రం ప్రారంభం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని శబరి నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో బాటసారులు, ప్రయాణికులు, భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రములో వారంలో ఆరు రోజుల పాటు మంచి నీటిని, ప్రతి బుధవారం మజ్జిగను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నెలలో ఒక ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, ఒక నిరుపేద విద్యార్థికి ఉచిత విద్యను అందించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు భక్తులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు సముద్రాల రామకృష్ణ శర్మ, కార్యదర్శి




ఎల్గూరి రాంబాబు గౌడ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, ఆలయ గురుస్వామి గొట్టేముక్కల శ్రీనివాసరెడ్డి, అన్నదాన నిర్వహణ కమిటీ చైర్మన్ సంకురుశెట్టి చంద్రశేఖర్, అన్నదాన నిర్వహణ కమిటీ కన్వీనర్ జటంగి రవి యాదవ్, ఆడిట్ కమిటీ సభ్యులు మట్టపల్లి రాధాకృష్ణ, శ్రీపాద భాస్కర చారి, కమిటీ సభ్యులు మారంసాయి వెంకటేశ్వరరావు, జెపిటి గురుస్వామి, పొలా రాధాకృష్ణ, సంకురుశెట్టి పరమేష్, మిర్యాల సంపత్ కుమార్ ,రాచర్ల వెంకటేశ్వర రావు, పాల్వాయి రవీందర్, బికె రాజు, మనసాని రామ్మూర్తి, మనసాని నాగేశ్వరరావు,వేమిశెట్టి మధు తదితరులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత

### ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్.. ఏప్రిల్ 20 ప్రభాతవార్త.


.ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ సువర్ణ లక్ష్మి (సవార్ లచ్చమ్మ) అమ్మవారి పండుగ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఊరుకు పెద్ద దిక్కు గా ఉండి ప్రజల బాగోగులను చూసుకోవడానికి అహర్నిశలు కృషిచేసిన మహనీయుడు దేశ్ముఖ్ జెన్నారెడ్డి సుధీర్ రెడ్డి సేవలను కొనియాడుతూ ప్రజలతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,నాయకులు యాస సోమి రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు మస్కాపురం వెంకన్న, అనప్ రెడ్డి,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాలతో అన్నదాతలు అతులాకుతులం చేతికి అందోచ్చిన పంట నేల పాలు

మోత్కూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :



అకాల వర్షాలతో అన్నదాతలను అతలాకుతలం చేసిన సంఘటన ఆదివారం సాయంత్రం మోత్కూరు మండలం దాచారం గ్రామంలో చోటుచేసుకుంది .చేతికి అందోచ్చిన వరి పంటలు నేల రాలిపోవడంతో బాధిత రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.. కంటికి రెప్పలా కాపాడుకున్న వరి పంటలు వడగండ్ల బీభత్సంతో నేలరాలిపోతున్న తీరును చూసి బాధిత కుటుంబాలు గుండెలు బాదుకుంటున్న సంఘటన చూసి చలించి పోవాల్సిన దుస్థితి నెలకొన్నది. ఈదురుగాలులతో వడగండ్ల వాన భీభత్సవ సృష్టించడంతో ఆ గ్రామంలో పండ్ల తోటలకు కూడా అపార నష్టం వాటిల్లినట్లు తెలిసింది .విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో దాచారం గ్రామంఅంధకారంగా మారింది. పంట నష్టం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భువనగిరి రూరల్ నూతన ఎస్ హెచ్ ఓ గా కె సుధాకర్

భువనగిరి రూరల్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

భువనగిరి రూరల్ నూతన ఎస్ హెచ్ ఓ గా కే సుధాకర్ నియమితులయ్యారు. గతంలో ఆయన మీ ౦ ఎటలో ఎస్సైగా పనిచేస్తూ బదిలీ పై భువనగిరి రూరల్ ఎస్ హెచ్ ఓ గా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కాగా ప్రస్తుతము భువనగిరి రూ రల్ ఎస్ హెచ్ ఓగా పనిచేస్తున్న వి సంతోష్ కుమార్ సి పి ఆఫీస్ కు రిపోర్ట్ చేసినట్లు తెలిపారు.



## యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని దేశాభివృద్ధికి

.నూతనకల్.. ఏప్రిల్ 20 ప్రభాతవార్త.

.యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నా రు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో మురారి మెడికల్ జనరల్ స్టోర్స్ యజ



మాని పసుల రవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్,కూల్ వాటర్ కేంద్రమును ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య,మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, నాయకులు జలగం యాగనందం, లింగాల వెంకన్న,పిఎసిఎస్ డైరెక్టర్ పసుల వెంకన్న యాదవ్,లింగాల రాములు,పసుల సుధాకర్ యాదవ్,గుగులోత్ కృష్ణ నాయక్,ఇరుగు శ్రీరాములు, దంతాల వెంకటయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నా3యకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 20

దార్శనీకుడు, భవిష్యత్ కార్యాచరణతో అభివృద్ధి పథంలో రాబోయే తరాలకు సుస్థిరతను ఏర్పాటు చేయడానికి నత్య కృషీవలుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మది న సందర్భంగా నార్కట్పల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను లింగాల యాదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండల నాయకులు,కా ర్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## సూర్యాపేట వార్త

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

మోతె.. ఏప్రిల్ 20 ప్రభాతవార్త..



.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను మండలంలోని విభాల పురం గ్రామంలో తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర వాణిజ్య విభాగం మాజీ ప్రధాన కార్యదర్శి కోడె వాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యదర్శి బయ్య నారాయణ, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో వరంగల్ బహిరంగ సభ ను విజయవంతం చేయండి.

..నూతనకల్.. ఏప్రిల్ 20 ప్రభాత వార్త.



.ఈ నెల 27 న వరంగల్ లో జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో చలో వరంగల్ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటికి ఒకరు చొప్పున భారీ ఎత్తున రైతులు, యువకులు, కార్మికులు, కర్షకులు సభకు తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్,నాయకులు గాడుదుల లింగరాజు యాదవ్, మండది సోమిరెడ్డి,బత్తుల విద్యాసాగర్,మొగుళ్ళ వెంకన్న,మల్లికార్జున్,విజయ్, కువ ార్,వీర యాదవ్,వెంకన్న, సురేందర్,కోటియా,శ్రీనివాస్ రెడ్డి, సైదుల ు,నవీన్,సతీష్, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈత సరదా విషాదంగా మారకూడదు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు సరదాకోసం, ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువలకు వెళుతుంటారు .ఈత సరదా విషాదం కారాదు అని ఎస్పి కె నరసింహ అన్నారు. సెలవులు ఉన్నందున పిల్లలు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తగా ఉండాలి అన్నారు. ఈత సరదా విషాదంగా మారకూడదు అని సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు, కాలువల వద్దకు, కుంటలు వద్దకు, క్వారీ గుంతల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఈ విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

# ఘనంగా టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

టిడిపి జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకలు స్థానిక బిఎంఆర్ స్మారక భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో హైటెక్ సిటీ, విమానాశ్రమం, ఔటర్ రింగ్ రోడ్డు, సైబరాబాద్, ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదేనన్నారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ పూర్వ అధ్యక్షులు ఒరగంటి సాయిలుగౌడ్, ఒరగంటి బోవయ్యలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. టిడిపి నియోజవకర్గ ఇంచార్జ్, మండల అధ్యక్షులు బడుగు



లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన వేడుకల్లో నల్ల పర్వతాలు యాదవ్, ముత్యాల పాపిరెడ్డి, కోటేశ్వర్, సుంకరి జంగయ్య, చిలువేరు రాజు, గోవిందాచారి, గోశిక పాండు, తణుకునూరి శ్రీనివాస్, నూనె వెంకటేశం, గుర్రం నర్సింహా, యాట వెంకటేశం, కృష్ణతేజ, నూనె లింగస్వామి, తిగుళ్ల ఐలయ్య, కోటేష్‌కుమార్ తదితరులున్నారు.

# కొత్తగూడెం మాజీ సర్పంచు సుశీల మరణం బిఆర్ఎస్‌కు తీరని లోటు

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల**

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*




సంస్థాన్‌నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ తాజా మాజీ సర్పంచు దోనూరి సుశీల నర్సిరెడ్డి(65) మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సుశీల శనివారం రాత్రి గుండెపోటుకు గురై మృతి చెందగా ఆదివారం గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియల్లో ఆయన పాల్గొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. గ్రామ సర్పంచుగా ఆమె అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడుతూ కుటుంబ సభ్యులైన దోనూరి చంద్రశేఖర్‌రెడ్డి, దోనూరి ఇంద్రారెడ్డి, దోనూరి ప్రభాకర్‌రెడ్డిలకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు మన్నె ఇంద్రసేనారెడ్డి, కట్టెల భిక్షపతి, మైల యాదవరెడ్డి, నలపరాజు రమేష్, జక్కర్తి పాపయ్య, చిత్రసేనారెడ్డి, గడ్డం పెంటయ్య, దోనూరి జైపాల్‌రెడ్డి, శివరాత్రి విద్యాసాగర్, ముద్దంగుల నర్సింహా, ఉప్పల లింగస్వామి, మందుగుల బాలక్రిష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీను నాయక్ తదితరులున్నారు.

# గురువుల బోధన తోనే గౌరవప్రద జీవితం

*నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్20*

నిడమనూరు మండలంలో లోని ముకుందాపురం నలంద పాఠశాల విద్యార్థులు తమకు నేర్పిన విద్యా బుద్ధులతోనే నేడు సమాజంలో గౌరవప్రదముగా జీవిస్తున్నారని నలంద ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్నారు. ఆదివారం నలంద ఉన్నత పాఠశాలలో 2005 2006లో పదవ తరగతి విద్య అభ్యర్థించిన నలంద ఉన్నత పాఠశాల విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ ఉపాధ్యాయులంతా హాజరయ్యారు. తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎవరు ఎలాంటి హోదాలో ఉద్యోగం చేస్తూ స్థిర పడ్డారో వారి గురువులను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులంతా జీవితంలో పూర్వ ఉపాధ్యాయులంతా ఆనందం వ్యక్తం చేశారు. గురువులు బోధించిన చిన్ననాటి విషయాలను గుర్తు చేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, నాగార్జున, మహ్మద్ కరీ, బండారి వెంకటేశ్వర్లు, నాగరాజు, పూర్వ విద్యార్థులు కేసు శంకర్, చల్ల రవి, నరేష్ చారి ఉపేందర్, చంద్రశేఖర్, రేఖ, శ్వేత, ధనలక్షి ్మ, నజీమా, సరిత వినోద శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

*గుండాల ,ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



: వ్యాపార రంగంలో రాణించే వ్యాపారవేత్తలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని అనంతారం గ్రామంలో జన్మనిచ్చిన గ్రామంలో సామాజిక సేవ చేయాలనే తపనతో ప్రముఖ వ్యాపారవేత్త చామల సోమిరెడ్డి తన తల్లి పేరున నిర్మించిన యశోద కన్వెన్షన్ ను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజానీకానికి సామాజిక సేవలు అందించేందుకు వ్యాపారవేత్తలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ,సిఐ కొండలరావు, జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు నీలం పద్మ ,నాయకులు జనగామ ఉపేందర్ రెడ్డి, తుమ్మ డేన్నిస్ రెడ్డి, కుమ్మరి కుంట్ల రాజారత్నం, మహేశ్వరం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ టు సాగర్ టూర్ విజయవంతం

*నాగార్జునసాగర్, ప్రభాతవార్త. ఏప్రిల్,20.:*

ప్రతిమ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో తెలంగాణ టూరిజం సహకారంతో నిర్వహిస్తున్న హైదరాబాద్ టు నాగార్జునసాగర్ టూర్ పూర్తిగా విజయవంతం అయినదని ప్రతిమ టూర్స్ అండ్ ట్రావెల్స్ నిర్వాహకులు కిషోర్ కుమార్ తెలిపారు. ప్రతినెల మూడవ ఆదివారం రోజు హైదరాబాదు నుండి నాగార్జునసాగర్ కు పర్యాటకులకు అందుబాటులో ప్రతిమ టూర్స్ అండ్ ట్రావెల్స్ వారు ఏర్పాటుచేసిన టూర్ మొదటిసారిగా ఆదివారం ప్రారంభమైనది. బుద్ధవనం ఓఎస్డి సుధన్ రెడ్డి, తెలంగాణ టూరిజం మార్కెటింగ్ జనరల్ మేనేజర్ అంజిరెడ్డి, సంఘ పాల బంతే ఈ టూరు ను ప్రారంభించినట్లుగా తెలిపారు. ప్రారంభించిన మొదటి రోజే 37 మంది పర్యాటకులతో నాగార్జునసాగర్ లోని బుద్ధవనం చేరుకున్న వీరికి బుద్ధ వనం లోని సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలను వివరాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా బుద్ధవనం ఈవో శాసన, ఎస్టేట్ మేనేజర్ రవీ చంద్ర ఆవులు వివరించారు. అనంతరం ఈ బృందం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. తర్వాత తెలంగాణ టూరిజం లాంచిలో నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించారు. ఈ టూర్ ప్రారంభం నుండి పూర్తి అయ్యేవరకు కోఆర్డినేట్ చేస్తూ విజయవంతం చేసిన బుద్ధవనం మేనేజర్( ఆర్ట్స్ అండ్ ప్రమోషన్స్) డిఆర్ శ్యాంసుందర్రావు ను నిర్వాహకులు అభినందించారు.






# మార్కెట్ డైరెక్టర్ శ్రీకాంత్‌ను సన్మానించిన పట్టణ ప్రముఖులు

*చౌటుప్పల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా నియమితులైన పబ్బు శ్రీకాంత్‌గౌడ్‌ను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ ఆదివారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం వద్ద ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పెద్ద సుధాకర్ శర్మ ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దండ అరుణ్‌కుమార్, మాజీ ఉప సర్పంచు అన్నెమోని గోవిందరాజు, మామిడి రాములు, మునుకుంట్ల జంగయ్యగౌడ్, జక్కర్తి శేఖర్, మామిడి శివకుమార్, మొగుదాల రాకేష్, అన్నెమోని శివాజీ, వర్కాల ప్రసాద్, బత్తుల వికాస్, సారధి తదితరులున్నారు.

# బిఆర్ఎస్ బహిరంగ సభను జయప్రదం చేయండి

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల**

*చౌటుప్పల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించే బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే, మునుగోడు నియోజవకర్గ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. వరంగల్‌లో రజతోత్సవ బమిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు చౌటుప్పల్ నుంచి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని, అందుకోసం పార్టీ శ్రేణులు సమాయాత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఎం.దయాకరాచారి, కొత్త పర్వతాలు, ఊడుగు మల్లేశంగౌడ్, తాడూరి పరమేష్, పెద్దిటి చంద్రారెడ్డి, నలపరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

టిడిపి జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకలు స్థానిక బిఎంఆర్ స్మారక భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో హైటెక్ సిటీ, విమానాశ్రమం, ఔటర్ రింగ్ రోడ్డు, సైబరాబాద్, ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదేనన్నారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ పూర్వ అధ్యక్షులు ఒరగంటి సాయిలుగౌడ్, ఒరగంటి బోవయ్యలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. టిడిపి నియోజవకర్గ ఇంచార్జ్, మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన వేడుకల్లో నల్ల పర్వతాలు యాదవ్, ముత్యాల పాపిరెడ్డి, కోటేశ్వర్, సుంకరి జంగయ్య, చిలువేరు రాజు, గోవిందాచారి, గోశిక పాండు, తణుకునూరి శ్రీనివాస్, నూనె వెంకటేశం, గుర్రం నర్సింహా, యాట వెంకటేశం, కృష్ణతేజ, నూనె లింగస్వామి, తిగుళ్ల ఐలయ్య, కోటేష్‌కుమార్ తదితరులున్నారు.

# యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని దేశాభివృద్ధికి

.నూతనకల్.. ఏప్రిల్ 20 ప్రభాతవార్త.

.యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో మురారి మెడికల్ !! జనరల్ స్టోర్స్ యజమాని పసుల రవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్,కూల్ వాటర్ కేంద్రమును ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య,మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, నాయకులు జలగం యాగనందం, లింగాల వెంకన్న,పిఎసిఎస్ డైరెక్టర్ పసుల వెంకన్న యాదవ్,లింగాల



రాములు,పసుల సుధాకర్ యాదవ్,గుగులోత్ కృష్ణ నాయక్,ఇరుగు శ్రీరాములు, దంతాల వెంకటయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నా3యకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య నాయకుల ఘన సన్మానం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 20



నిత్యం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికీ ఎంతో అభిమానంతో సేవలందించే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు బత్తుల ఉషయ్యను ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య నాయకులు ఆయన వివాహ వార్షికోత్సవం సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.తనకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ వ్యాపార సేవారంగాలలో అంకితభావంతో పనులు చేస్తున్న ఆర్యవైశ్య నాయకులకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కోటి విరాళం

నాగారం ఏప్రిల్ 20 ప్రభాతవార్త.



మండల పరిధిలోని ఈటూరు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతా రెడ్డి రాజగోపాల్ రెడ్డి కోటి రూపాయల విరాళాలనే ప్రకటించారు. ఆదివారం ఈటూరు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత 25 సంవత్సరాలుగా పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. చిన్నారులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం డా. బండి సాయన్న మాట్లాడుతూ ఈటూరు పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రతి పిల్లవాడు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే విధంగా వసతుల కల్పనకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అభివృద్ధి చెంది స్థిరపడిన పూర్వ విద్యార్థుల సహకారంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకునే అవకాశం ఈ విధంగా లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. పాఠశాలలో పదవ తరగతిలో ఫస్ట్ క్లాస్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడలో అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుండు కిష్టయ్య ఎంఈఓ వాసం ప్రభాకర్ కే ఉప్పలయ్య కే బ్రహ్మాచారి జి సోమిరెడ్డి వంగూరి దామోదర్ కన్నెబోయిన రాము యాదవ్ పేరాల యాదగిరి కే ఎల్లా చారి ఎం శ్రావణ్ కుమార్ పి గోపి వంగూరి పూలమ్మ పేరాల పూలమ్మ పేరాల సోమయ్య దీటి గణేష్ పొన్నాల రామచంద్రయ్య బొట్టు సురేష్ బండి సతీష్ రాంపల్లి గిరి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 20

రెండు బైక్‌లు ఢీకొట్టగా వ్యఇక్త మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కలిమెర గ్రామానికి చెందిన కట్ట రాజ రాములు తండ్రి వీరస్వామి వయసు 65 సంవత్సంాలు గల వ్యక్తి అమ్మనబోలు గ్రామం నుండి అక్కేనపల్లి గ్రామానికి రావడానికి టిఎస్ 05ఎఫ్‌క్యు 0984 నంబర్ గల బైక్ పై వెనుక కూర్చోగా అక్కనపల్లి గ్రామానికి చెందిన గుడిసె ఇమ్మయ్య బైక్ నడుపుకుంటూ అక్కెనపల్లి గ్రామానికి వస్తుండగా అక్కనపల్లి గ్రామ శివారులో సుమారు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల సమయం లో అదే గ్రామానికి చెందిన చిరబోయిన సత్యనారాయణ తన యొక్క టిఎస్ 05 ఈఈ 6760 నెంబర్ గల బైక్ పై వస్తు గుడిసె ఇమ్మయ్య నడుపుతున్న బైకును ఢీకొట్టగా వెనుక కూర్చున్న కట్ట రాజా రాములు రోడ్డుపై పడి తలకు బలమైన రక్త గాయాలు కాగా చికిత్స గురించి హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ తరలించారు.రాజరాములు చికిత్స పొందుతూ శనివారం రోజు సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు చనిపోగా మృతుని కొడుకు కట్టా గిరిబాబు ఫిర్యాదు మేరకు నార్కట్పల్లి ఎస్సై డి. క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.

# గంగారం లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పై ప్రచారం

గంగారం ఏప్రిల్ 20 ప్రభాతవా

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్ , జై సంవిధాన్ పై ప్రచార కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచనల మేరకు, మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో జై బాపు జై భీమ్ జై సంవిధన్ ప్రచార కార్యక్రమాన్ని ఆదివారం తిరుమలగండి,పుట్టాలబుపతి,మడగూడెం,గంగారం, పందెం,కోడిసలమిట్టా, లో చేపట్టారు ఈ కార్యక్రమంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సుంకరబోయిన మోగిలి పాల్గొని పలు గ్రామలలో బైక్ యాత్ర చేపట్టి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించారు భారత రాజ్యాంగం లక్షణాలు ప్రపంచంలో లిఖించబడిన ప్రతి రాజ్యాంగానికి సాధారణ మరియు విశిష్ట లక్షణాలు ఉంటాయి. రాజ్యాంగ రచన సమయానికి ఆ దేశంలో నెలకొని ఉన్న రాజకీయ సాంస్కృతిక చారిత్రక పరిస్థితులు ఈ లక్షణాలలో చోటు చేసుకుంటాయి అలాంటి లక్షణాలు భారత రాజ్యాంగంలో కూడా చాలా ఉన్నాయి.అతిపెద్ద భారత రాజ్యాంగం, దృఢ అదృఢ రాజ్యాంగం, సమాఖ్య ఏక కేంద్ర రాజ్యం, పౌరసత్వం , ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు , ప్రాథమిక విధులు, పార్లమెంటరీ తరహా ప్రభుత్వం, ఏక కేంద్ర లక్షణాలు కలిగిన సమాఖ్య వ్యవస్థ. గల గొప్ప లక్షణాలు కలిగిన రాజ్యాంగం దీనిని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి బాధ్యత ఉంది అని రాజ్యాంగం ఉన్నంతవరకే దేశంలోని ప్రజలు పరిపాలన సురక్షి తంగా ఉంటుంది అని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఈసం రామ,మాజీ ఎంపిపి సువర్ణపక సరోజన జగ్గారావు,మాజీ వైస్ ఎంపిపి,మూడీగా వీరభద్ర పోతయ్య,మండల నాయకులు,రాదరపు కొమురయ్య,గిరాగని శంబయ్య,రామారావు,సాంబయ్య,నర్సా క్క,తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ చేసుతున్న అభివృద్ధిని ఓర్వలేకనే దృష్ప్రచారం చేస్తుంది

కొత్తగూడ ఏప్రిల్ 20 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలల్లో అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజా ధారణ పొందుతుంటే కల్లుండి కబోదిల ప్రవర్తిస్తున్న టీఆర్ఎస్, బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా ఇంచార్జ్ బడే నాగజ్యోతి, మండల నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి సీతక్క కొత్తగూడ,గంగారం



మండలాల స్థితిగతులపై అణువణువు ఆమెకు తెలుసు అందుకే ఈ మండలాల అభివృద్ధికి 98 కోట్లు మంజూరు చేసి 18 కోట్ల సిసి రోడ్లు నిర్మాణం చేసిందన్నారు. రేవంత్ సర్కార్ రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిగా చేసిందన్నారు. యువత అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాలతో పెద్దపీట వేసిందన్నారు. ప్రోటోకాల్ లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలలో ఎక్కడ కూడా మంత్రి సీతక్క కుమారుడు సూర్య పాల్గొనలేదని, ఉంటే ఆధారంతో నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు. అసత్య ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తే ప్రజలు ఊరుకోరని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం బిఆర్ఎస్ పార్టీకి చెపుతారని ఆయన అన్నారు. రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ బానోత్ రూప్ సింగ్, మాజీ ఎంపీపీ బానోత్ విజయ, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపాయ, నాయకులు గుమ్మడి సమ్మయ్య, పాలవత్ సురేష్, వల్లపు రంజిత్, నోముల ప్రశాంత్, యాదగిరి కిరణ్, సిరిగిరి సురేష్, మోలాన తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గంగారం ఏప్రిల్ 20ప్రభాతవా

మ్తండలం లోని గంగారం గ్రామానికి చెందిన వజ్జ శ్రీధర్ కు మంజూరైన సీఎం ఆర్ఎఫ్ ఆర్థిక సహాయం చెక్కును ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పంపిని చేశారు మంత్రి సీతక్క చొరవతో శ్రీదరకు సీఎం ఆర్ఎఫ్ నుండి రూ,,1లక్ష మంజూరు అయ్యాయని గంగారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ,ఇంచార్జి,సుంకరబోయిన మోగిలి,మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు తెలిపారు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఈసం రమ, జిల్లా నాయకులు శంబయ్య ప్రధాన కార్యదర్శి రాదరపు కొమురయ్య,బొమ్మగాని వెంక్కన్న, మహిళా అధ్యక్షురాలు నర్సక్క తదితరులు పాల్గొన్నారు

# నిర్దేశించిన గడువులోగా వివో ల ఆడిట్ పూర్తి చేయాలి

వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

నిర్దేశించిన గడువులోగా గ్రామైక్య సంఘాల కు సంబంధించిన 2024 25 ఆర్థిక లావాదేవీల వార్షిక ఆడిట్ ను పూర్తి చేయుటకు గ్రామైక్య సంఘాల ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వర్ధన్నపేట ఏపిఎం వీర్ల వేణు సిసి గోలి కొమురయ్యలు సూచించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్య దేవి ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న వివో వార్షిక ఆడిట్ ఆదివారం వర్ధన్నపేటలో ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామైక్య సంఘాల అధ్యక్షులు విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్దేశించిన గడువులోగా ఆడిట్ లను పూర్తి చేయుటకు కృషి చేయాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహించే వివో ఎల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆడిట్లో తప్పులు దొరికినట్లయితే సంబంధిత బాధ్యులపై పై అధికారులకు తెలిపారుశిరీష విక్టోరియా రాణి మంజుల ఇందిరా కంప్యూటర్ ఆపరేటర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ తూకాలు

**.ఎమ్మెల్యే ఆదేశాలు పట్టించుకోని అధికారులు**

**అడ్రస్ లేని తూనికల కొలతల శాఅన్నదాతలను నిండా మంచుతున్న అక్రమ వ్యాపారులు**

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

<u>*భువనగిరి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*</u>

తూకాల్లో శఠగోపం పెడుతూ అన్నదాతలను నిండా ముంచుతున్న అక్రమ వ్యాపారాల దందపై కొరడా జుల్పించాలంటూ సాక్షాత్తు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశించిన అక్రమ తుకాలు యదేచ్ఛగా కొనసాగుత ూనేఉన్నాయి.ప్రభుత్వం ఒకవైపు పండించిన పంటను అందుబాటులో కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలనే క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన అన్నదాతలకు ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం మ్యాచర్ రావడం లేదని, తాలు ఉందని అనేక కుంటి సాకులు చెబుతున్నడంతో రోజుల తరబడి తెచ్చిన ధాన్యాన్ని తూకం వేసుకోలేకపోతుండడంతో విసిగి వేసారిన కొంతమంది రైతులు మధ్య దళారి, వ్యాపారులకు అమ్ముకోవాల్సి న దుస్థితి.







యాదాద్రి జిల్లా పరిధిలోని కొన్ని మండలాల్లో నెలకొన్నది. దీన్ని ఆసరాగా చేసుకున్న దళారి వ్యాపారం చేస్తున్న నిర్వాహకులు వేబిచ్చి తూకాల అడ్డాలనే కొనుగోలు కేంద్రాల ఎంచుకొని ఒకవైపు తూకాలం మరోవైపు మద్దతు ధరలు కల్పించడంలో నిట్ట నిలువునా రైతులను దోచుకుంటున్న అటువైపు కన్నెత్తి చూసే నాథుడే కరువయ్యారు. జిల్లాలో సుమారుగా 100కు పైచిలుకు వే బ్రిడ్జి కాంటాలు కొనసాగుతున్నప్పటికీ అందులో కొన్ని మాత్రమే అనుమతులు పొందిన తూకాలు వేస్తున్నారే తప్ప మిగిలిన వారంతా ఒకవైపు తోకం వేస్తూ మరోవైపు వే బ్రిడ్జికి సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తూ రెండు చేతుల రైతులను దోచుకుంటున్నారు. వాస్తవంగా వే బ్రిడ్జి కేంద్రాలను నిర్వహించేందుకు అనుమతులు పొందిన వ్యాపారస్తులు ధాన్యం కొనుగోలు వ్యాపారాలు నిర్వహించవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, అవేవీ పట్టించుకోకుండా దర్జాగా తూకాల్లో నిలువునా మోసం చేస్తున్నారని సంబంధిత అధికారులకు ఫిర్యాదులు వెళ్లిన అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సి న తూనికల కొలతల శాఖ నిదుర మత్తులో జరుగుతుందే తప్ప క్షేత్రస్థాయిలో అక్రమాలపై చర్యలు తీసుకోవడానికి సాహసం చేయలేకపోతున్న తీరు పట్ల అనేక అనుమానాలు తావిస్తున్నాయి. ఎవరి వాటాలు వారికి ఇస్తున్నాం, తమను ఎవరు ఏమి చేయలేరన్న ధీమాలో కొంతమంది వే బ్రిడ్జి నిర్వాహకులు బరి తెగించి అందిన కాడికి అన్నదాతలను నిండా ముంచుతూ దోచుకుంటున్నారన్న ఆరోపణలు యాదాద్రి జిల్లాలో బలంగా వినిపిస్తున్నాయి .ప్రధానంగా మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు, మోట కొండూరు, వలిగొండ, రామన్నపేట, చౌటుప్పల్ మండలాల పరిధిలో వే బ్రిడ్జిలు కాంటాలను నిర్వహించే కొంతమంది వ్యాపారులు దర్జాగా కాంటాలపై తూకం వేస్తూ దళారు వ్యాపారాలు కొనసాగిస్తున్న సంఘటనలు కళ్ల ఎదుటనే అధికారులకు కనిపిస్తున్న కొరడా జల్పించక పోతున్న వెనుక ఉన్న అంత్యర్యం మేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అడ్డగూడూరు, మోత్కూరు మండలాల పరిధిలోని కొంతమంది వే బ్రిడ్జి కాంటాల నిర్వాహకులు అడ్డగోలుగా తమను తూకాల్లో దోచుకుంటున్నారని కొంతమంది రైతులు ఈనెల రెండో తారీఖున మోత్కూరు మార్కెట్ యార్డ్ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభత్స వం సందర్భంగా వచ్చిన ఎమ్మెల్యేకు విన్నపించుకున్నారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభోత్స వంలో పాల్గొనడానికి వచ్చిన జిల్లా స్థాయి అధికారుల సమక్షంలోనే అక్రమ తూకాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ఈ ప్రాంతంలో మాత్రం ఆక్రమ తుకాల వ్యాపారులకు మాత్రం అడ్డు అదుపు లేకుండానే కొనసాగుతూనే ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల ప్రారంభించి 15 రోజులు గడిచిపోతున్న యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం ధాన్యం కొనుగోలు నత్తనడకగా సాగుతున్నాయన్న విమర్శలుతావిస్తున్నాయి.ఇప్పటివరకు జిల్లాలో 287 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 1402 మంది రైతుల నుంచి 11,675 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు, అందుకుగాను 2. 73 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగినట్లు అధికారులకు గణాంకాలు వెల్లడిస్తున్నాయి . కొనుగోలు కేంద్రాల నిర్వహణ పేరిట కాకి లెక్కల సృష్టించి అడ్డగోలుగా నిధులను దుర్వినియోగం చేస్తున్న కొనుగోలు కేంద్రాల నిర్వహకులు మాత్రం క్షేత్రస్థాయిలో మాత్రం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు కనీసం దాన్యం కొనుగోలు కేంద్రాల్లో మోలిక సదుపాల ఏర్పాటు చేయకపోతున్న తీరుపట్ల వ్యవసాయ రైతాంగం దుమ్మెత్తి పోస్తుంది. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తూకం వేయకుండా అనేక కొర్రీలు పెడుతుండడంతో గత్యంతరం లేక తాము మధ్య దళారులకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి న దుస్థితి దాపురిచిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భువనగిరి నుంచి మోత్కూర్ కు వచ్చే రహదారికి సమీపంలోని ఆత్మకూరు మండలంలో దర్జాగా వే బ్రిడ్జి కాంటలపై తూకాలు వేసి దాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న యాదాద్రి జిల్లాలో మాత్రం ఎక్కడా వే బ్రిడ్జి కాంటాలపై ధాన్యం కొనుగోలు వ్యాపారాలు నిర్వహించడం లేదని సాక్షాత్తు జిల్లా స్థాయిలోని తూనికల కొలత శాఖ అధికారే కితాబు ఇస్తున్న తీరుపట్ల పలువురు ముక్కున వేలు వేసుకోవాల్సి న దుస్థితి దాపురించింది. ఇదే పరిస్థితి మోట కొండూరు, మోత్కూరు, అడ్డగుడూరు, రామన్నపేట మండలాల్లో నెలకొన్నది. ఇప్పటికైనా నిద్రమత్తులో జోగుతున్న తూనికల కొలతల శాఖ మేలుకొని తూకాల్లో శఠగోపం పెడుతున్న అక్రమ వ్యాపారులపై ఏ మేరకు కొరడాజలపిస్తారో వేచి చూడాల్సిందే.

## వ్యక్తిత్వ వికాసమే సామాజిక వికాసం

<u>*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 20*</u>

సాగర్ సర్కిల్ పరిధిలోని సాగర్,తిరుమలగిరి సాగర్ మరియు పెద్దవూర పోలీస్ స్టేషన్ సిబ్బంది కి సాగర్ సిఐ శ్రీను నాయక్ సహకారంతో తి.రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ట్రైన్ యువర్ టంగ్" అనే వ్యక్తిత్వ వికాస కార్యక్రమన్ని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు విజయ్ జదుపతి గారిచే సాగర్ పోలీస్ స్టేషన్ లోని మీటింగ్ హాల్ లో నిర్వహించడం జరిగినది.ట్రైనర్ విజయ్ పోలీస్ సిబ్బంది కి వివిధ వ్యక్తిత్వవికాస అంశాలగు పాజిటివ్ ఆటిట్యూడ్, కమ్యూనికేషన్, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, బాడీ లాంగ్వేజ్ మొదలగు వాటి పైన సెమినార్ ఇచ్చి సిబ్బంది తో ఆక్టివిటీస్ చేయించడం జరిగినది.సాగర్ సిఐ శ్రీను నాయక్ సెమినార్ ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారి వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనబర్చుడానికి వ్యక్తిత్వ వికాసం ఎంతో అవసరం అని, సాగర్ నియోజకవర్గం లో నిరుపేద యువతకి, నిరుపేద వర్గాలకి, సామాజిక మార్పు కై ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న తి.రీ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు అడ్వకేట్ కట్టెబోయిన అనిల్ కుమార్ సేవలు అభినందనీయం అని కొనియాడారు.తి.రీ ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ మాట్లాడుతూ వృత్తిపరమైన విజయాలు సాధించడానికి వ్యక్తిత్వ వికాసం దోహదపడుతుంది అని ఈ కార్యక్రమాని సద్వినియోగం చేసుకునందుకు పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ట్రైనర్ విజయ్ జదుపతి, తి.రీ ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్, సాగర్ సిఐ శ్రీను నాయక్, ఎస్ఐ సంపత్, తిరుమలగిరిసాగర్ ఎస్ ఐ వీరశేఖర్, పెద్దవూర ఎస్ఐ వీరబాబు, ఎ ఎస్ ఐ లు, హెడ్ కాన్స్టేబుల్స్, కాన్స్టేబుల్స్, హోం గార్డ్స్ మరియు వివిధ సిబ్బంది సభ్యులు, తి.రీ ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**- ఎస్ఐ పరమేష్**

<u>*మేళ్లచెరువు ఏప్రిల్ 20 ప్రభాతవార్త*</u>



మండలంలోని రామాపురం గ్రామంలో శనివారం రా త్రి జరిగిన పోలీస్ కళాజాత, బుర్రకథల అవగాహన కార్యక్రమాల ప్రారంభసభలో ఎస్ఐ పరమేష్ మాటా ్లడుతూ నకిలీ మెసేజ్‌లు, ఆన్‌లైన్‌ల మోసాలపట్ల జాగ్రత ్తలు పాటించాలని, ఓటిపిలు చెప్పి మోసపోవద్దని, ఉదో ్యగాలు ఇప్పిస్తామని డబ్బులు అడిగిన వారికి ఇచ్చి మోసపోవద్దని, గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామాలలో కొత్త వ్యక్తులు తిరుగుతున్నట్లయితే సమాచారం అందించాలని, ప్రజలకు విషయాల ను, పలు వివరాలను కళాజాత ద్వారా, బుర్రకథల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామపెద్దలు, పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## యాదాద్రిలో ప్రత్యేక పూజలు, వేదాశీస్సులు

<u>*నార్క ట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 20*</u>



తమ వివాహ వార్షికోత్స వం సందర్భంగా తెలంగాణ తిరుపతిగా విరాజిల్లుతున్న యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెళ్లిరోజు సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు పూజారులు ఆయనకు ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి మండపంలో వేదాశధీస్సు లతో ఆశీర్వదించి స్వామి వారి శేష వస్త్రాలను ,తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

## శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

<u>*నార్క ట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 20*</u>

తమ అభిమాన నాయకుడు నార్కెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఊషయ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా స్థానిక నాయకుల కార్యకర్తలు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.ఉదయం నుండే ఆయనకు శుభాకాంక్షలు తెలపడానికి నాయకులు కలుసుకున్నారు.శాలువాలు, పుష్పగుచ్ఛాలతో మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ , మాజీ పట్టణ అధ్యక్షులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మైనార్టీ జిల్లా నాయకులు ఎస్‌కె.సమద్, పల్లె నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

